



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 350, పేజీలు - 08

బుధవారం, మే 14, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







# ఘర్ మే ఘుస్ కే మారేంగే

## - ఆదంపూర్‌లో ప్రధాని మోదీ

- పంజాబ్‌లోని ఆదంపుర్ ఎయిర్‌బేస్‌లో జవాన్లను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం
- ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని భారత సైన్యం ప్రతినబూనిందని వెల్లడి
- భారత్ మాతాకీ జై' నినాదం శత్రువులను వణికిస్తోందని వ్యాఖ్య
- ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రపంచానికి భారత పరాక్రమం తెలిసిందన్న ప్రధాని
- భారతీయ మహిళల జోలికొస్తే శత్రువులను ఇంట్లోకి చొరబడి నాశనం చేస్తామని హెచ్చరిక

(ప్రశ్న న్యూస్) భారత్- పాకిస్తాన్ మధ్య కొనసాగిన యుద్ధం, శత్రుదేశ సైనికుల నుంచి ఎదుర్కొన్న ప్రతిదాడులు, మోర్టార్ షెల్స్ కాల్పుల మధ్య ఆందోళనకర వాతావరణం నెలకొన్న జమ్మూ కాశ్మీర్‌లో ఇప్పుడిప్పుడే పరిస్థితులు సర్దుకుంటోన్నాయి. సాధారణ జనజీవనం ఏర్పడుతోంది. ప్రజలు తమ రోజువారీ పనుల్లో నిమగ్నమౌతోన్నారు. ఈ పరిస్థితుల మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హఠాత్తుగా పంజాబ్‌లో పర్యటిస్తోన్నారు. అక్కడి ఆదమ్‌పూర్ ఎయిర్ బేస్‌ను సందర్శించారు. ఎయిర్ వారియర్‌లతో భేటీ అయ్యారు. పాకిస్తాన్‌తో యుద్ధ వాతావరణం, సీజ్ ఫైర్ తరువాత నెలకొన్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు. వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. నిజానికి ఇది అన్ ప్లాన్డ్ ప్రోగ్రామ్. ప్రధాని షెడ్యూల్‌లో ఆదమ్‌పూర్ ఎయిర్ బేస్ స్టేషన్ సందర్శన లేదు. పైగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కూడా

2లో..



# ఆపరేషన్ కెల్లర్ ప్రకటించిన భారత్ ఆర్మీ

## - ముగ్గురు ఉగ్రవాదులను మట్టుపెట్టిన బలగాలు




**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** ఆపరేషన్ సిందూర్ తో సంచలన విజయాలు సాధించిన భారత ఆర్మీ కొత్తగా ఆపరేషన్ కెల్లర్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్ కింద ఇప్పటికే ముగ్గురు ఉగ్రవాదుల్ని చంపేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలోని షోకల్ కెల్లర్ అనే అటవీ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టడానికి ఈ ఆపరేషన్ ను సైన్యం ప్రారంభించింది. ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)తో పాటు లష్కర్-ఎ-తొయిబా వంటి సంస్థలు ఆ ప్రాంతంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయి. వీరందర్నీ నిర్మూలించడానికి భారత సైన్యం రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్ చేపట్టిన సైనిక చర్య ఆపరేషన్ కెల్లర్. ఆపరేషన్ కెల్లర్, ఆపరేషన్ సిందూర్ కు కొనసాగింపు అనుకోవచ్చు. ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) చీఫ్ షాహిద్ కుట్టే ఈ దాడికి కీలక సూత్రధారిగా గుర్తించారు.

2లో..

# మన ఖజానా పెరగాలి

## - అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

- రాష్ట్ర ఆదాయానికి సీఎం చంద్రబాబు వ్యూహం
- లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు స్పష్టీకరణ
- పన్ను ఎగవేతలకు టెక్నాలజీతో చెక్!
- ఎర్రచందనం విక్రయంపై ప్రత్యేక కమిటీ

అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ఆర్థిక వనరులను గణనీయంగా పెంచేందుకు పటిష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేడు సచివాలయంలో ఆదాయార్జన శాఖలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, గత మూడు దశాబ్దాల ఆదాయ సరళిని లోతుగా అధ్యయనం చేసి, భవిష్యత్తుకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 1,34,208 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించినట్లు సీఎం తెలిపారు.

2లో..



# కేటీఆర్‌కు నాయకత్వం ఇచ్చినా స్వాగతిస్తా

## - హరీష్ రావు కీలక ప్రకటన

- బీఆర్ఎస్‌లో విభేదాలు లేవన్న హరీశ్ రావు
- కేసీఆర్ ఆదేశాలకు కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ
- కాంగ్రెస్ హామీల వైఫల్యంపై తీవ్ర విమర్శలు
- ఎన్నికలొస్తే బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేటీఆర్ కు నాయకత్వం అప్పగిస్తే స్వాగతిస్తానని హరీష్ రావు ప్రకటించారు. తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించిన హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేసారు. కేసీఆర్ మాటే హరీష్ బాట అని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ లో అంతర్గత విబేధాలు లేవని హరీష్ రావు స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వం అప్పగిస్తే తప్పకుండా స్వాగతిస్తానని ఒక కార్యకర్తగా పార్టీ నిర్ణయాన్ని, కేసీఆర్ నిర్ణయాన్ని ఎప్పుడు శిరసావహిస్తానని స్పష్టం చేశారు. తాను ఇప్పటికే

2లో..

# భారత్‌పై భారీ కుట్ర




## - ఐఎస్ఐ అడ్డాగా ఢిల్లీలోని పాక్ హైకమిషన్

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో చోటుచేసుకున్న ఉగ్రవాదుల దాడి అనంతరం భారత్- పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం పతాక స్థాయికి చేరుకుంది. రెండు దేశాలు దాడులు ప్రతిదాడులకు దిగాయి. డ్రోన్లు, మిస్సైళ్లను సంధించుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకోవడంతో కాల్పుల విరమణకు అంగీకరించాయి. పహల్గామ్‌లో చోటు చేసుకున్న మారణహోమానికి

2లో..

# మురళీ నాయక్ కుటుంబానికి వైఎస్ జగన్ పరామర్శ

## - రూ.25 లక్షల ఆర్థికసాయం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ మాజీ సీఎం, వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జమ్మూ కాశ్మీర్లో ఆపరేషన్ సింధూర్ లో భాగంగా శత్రు మూకలపై వీరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన వీరజవాన్ ముడావత్ మురళి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోరంట్ల మండలం కల్లి తండాలో పర్యటించిన ఆయన దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నివీర్ మురళి నాయక్ తల్లిదండ్రులైన శ్రీరామ్ నాయక్, జ్యోతిబాయ్ ని పరామర్శించారు.వారు ధైర్యంగా ఉండాలని చెప్పారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన దేశం కోసం పోరాడుతూ మురళి నాయక్ వీరమరణం పొందారని, మురళి నాయక్ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉందని పేర్కొన్నారు. మురళి నాయక్ అందరికీ స్ఫూర్తిదాయకమని జగన్ పేర్కొన్నారు.

2లో..

# ఆ ప్రచారం నమ్మొద్దు

## - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ




**హైదరాబాద్** నిరుద్యోగ యువత కోసం తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద రాష్ట్రంలోని నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కల్పించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్థిక సహాయం అందించనుంది. ఈ పథకానికి సంబంధించి ఇప్పటికే దరఖాస్తులు అందగా మండల స్థాయిలో ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం అయిన జూన్ 2వ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లేఖలు అందిస్తామని తేల్చి చెప్పారు. నిరుద్యోగ యువత తలెత్తుకుని జీవించేందుకు ఈ రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి మీడియా, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై

2లో..

# నైరుతి రుతుపవనాలొచ్చేశాయ్

## - వాతావరణశాఖ చల్లటి కబురు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వేసవిలో ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు భారత వాతావరణ విభాగం ఇవాళ చల్లని కబురు చెప్పింది. బంగాళాఖాతంతో పాటు అండమాన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలలో నైరుతి రుతుపవనాల రాక ప్రారంభమైనట్లు మంగళవారం అధికారికంగా ప్రకటించింది. ఈ రుతుపవనాలు క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించబోతున్నట్లు తెలిపింది. దీంతో మరో వారం, రెండు వారాల్లో దేశవ్యాప్తంగా వర్షాలు కురవబోతున్నాయి. మే 13న నైరుతి రుతుపవనాలు దక్షిణ బంగాళాఖాతం, దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఉత్తర అండమాన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలలోకి విస్తరించినట్లు భారత వాతావరణ విభాగం ఇవాళ ప్రకటించింది. వచ్చే మూడు, నాలుగు రోజుల్లో దక్షిణ అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతాలు, దక్షిణ బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, మొత్తం అండమాన్-నికోబార్ దీవులు, అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలో నైరుతి రుతుపవనాలు ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వెల్లడించింది. ఈ ఏడాది రుతుపవన వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని మరో కీలక విషయాన్ని కూడా భారత వాతావరణ విభాగం వెల్లడించింది. సాధారణంగా దేశంలో వర్షపాత దీర్ఘకాలిక సగటు 880 మి.మీ. ఉండగా.. ఈసారి ఇది 105 శాతం ఉంటుందని అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో ఉత్తర భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవడం, దిగువ వాతావరణ స్థాయిలలో పశ్చిమ గాలుల ప్రభావం, ఎగువ వాతావరణ స్థాయిలలో తూర్పు గాలుల ప్రభావం దక్షిణ ద్వీపకల్పంలో దాదాపు 40 రోజుల పాటు ఉరుములతో కూడిన ముందస్తు

2లో..

# చార్మినార్ వద్ద అట్టహాసంగా హెరిటేజ్ వాక్

## - పాల్గొన్న మిస్ వరల్డ్ పోటీదారుల

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మిస్‌వరల్డ్ పోటీల ముద్దుగుమ్మలు హైదరాబాద్ చారిత్రక ప్రాంతాల్లో సందడి చేశారు. చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్‌తో అలరించారు. మర్ఫా బ్యాండ్‌తో స్వాగతం పలికారు. లాడ్‌బజార్‌లో సుందరీమణులు గాజులు, ఇతర వస్తువులు కొనుగోలుచేశారు. 72వ మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా ప్రపంచ దేశాల సుందరీమణులు హైదరాబాద్‌లోని చారిత్రక ప్రాంతాల్లో అలరించారు. ముందుగా 109మంది పోటీదారులు నాలుగు ప్రత్యేక బస్సుల్లో చార్మినార్ వద్దకు చేరుకున్నారు. పాతబస్తీలో పాపులర్ అయినా మార్ఫా వాద్యాలతో వీరికి స్వాగతం పలికారు. అనంతరం ఒక్కొక్కరుగా అక్కడకు చేరుకుని బృందాల వారీగా హెరిటేజ్ వాక్ చేశారు. చార్మినార్ వద్ద ప్రత్యేకంగా

2లో..



# చౌమొహల్లా ప్యాలెస్‌లో ప్రపంచ సుందరీమణులు విందు

## - హాజరైన సీఎం రేవంత్, ప్రముఖులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న మిస్‌వరల్డ్ పోటీలు ఆసక్తిగా సాగుతున్నాయి. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న మిస్ వరల్డ్-2025 పోటీదారులకు మంగళవారం (మే 13) విందు ఇచ్చింది. హైదరాబాద్ ఐకానిక్ ప్లేస్ చౌమొహల్లా ప్యాలెస్?లో ఈ విందు ఏర్పాట్లు చేశారు. ఈ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి, మంత్రులు వివిధ ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు. నాగార్జున సహా సినిమా పరిశ్రమకు చెందిన ప్రముఖులు కూడా ఈ విందుకు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరి టేబుల్ వద్దకు వెళ్లి అందర్నీ ఆప్యాయంగా పలకరించారు. ప్రపంచ సుందరీమణుల కోసం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ విందుకు హాజరయ్యే ముందు సుందరీమణులంతా చార్మీనార్ వద్ద హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్నారు. చార్మీనార్ విజిట్‌కు వెళ్లిన ప్రపంచ సుందరీమణులు అక్కడ షాపింగ్ చేశారు.

## ఘర్ మే ఘుస్ కే మారేంగే

దీనిపై ముందస్తు సమాచారం లేదని తెలుస్తోంది. అప్పటికప్పుడు ఆదమ్‌పూర్ ఎయిర్ బేస్ స్టేషన్‌ను సందర్శించాలని భావించారని, దీనితో రోజువారీ షెడ్యూల్‌లో మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చిందని సమాచారం. భారత్– పాకిస్తాన్ మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం కుదిరిన రెండో రోజే ప్రధాని మోదీ ఆదమ్‌పూర్ ఎయిర్ బేస్ స్టేషన్‌ను సందర్శించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వైమానిక దళంతో మాట్లాడారు. వారితో ముచ్చట్లు పెట్టారు. సెల్ఫీ దిగారు. వారి భుజాలపై చేతులు వేసి, ఆప్యాయంగా పలకరించారు. వారు ఎదుర్కొన్న అనుభవాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడారు, పాకిస్తాన్ డ్రోన్లు, అన్ మ్యాన్డ్ ఏరియల్ వెహికల్స్, వార్ ఎయిర్ క్రాఫ్ట్, క్షిపణులు ఇవన్నీ కూడా భారత వైమానిక బలం ముందు విఫలం అయ్యాయని అన్నారు. ఈ ఘనత– దేశంలోని అన్ని వైమానిక బేస్ స్టేషన్లకు దక్కుతుందని చెప్పారు. ప్రతి వాయుసేన యోధుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉగ్రవాదులు పాకిస్తాన్‌లో ప్రశాంతంగా జీవించడానికి చోటు లేదనే హెచ్చరికను పంపించామని ప్రధాని మోదీ అన్నారు. హమ్ ఘర్ మే ఘుస్ కే మారేంగే అని నినదించారు. ఆపరేషన్ సింధూర్ భారత సాయుధ దళాల సామర్థ్యానికి అద్దం పట్టిందని మోదీ పేర్కొన్నారు. పాక్‌పై దాడులు సమయంలో దేశ సాయుధ దళాల సమన్వయం అద్భుతమని కీర్తించారు. ఆర్మీ, నేవీ, వైమానిక బలగాలు అత్యంత సమన్వయంతో ఈ దాడులు సాగించాయని మోదీ ప్రశంసించారు. నౌకాదళం సముద్ర జలాలపై తన ఆధిపత్యాన్ని ప్రదర్శించిందని, సైన్యం సరిహద్దును బలోపేతం చేసిందని, వాయుసేన దేశానికి రక్షణ కవచంలా నిలవడమే కాకుండా ఎదురుదాడులు సాగించిందని గుర్తు చేశారు. బీఎస్ఎఫ్, ఇతర దళాలు అద్భుతమైన శక్తి సామర్థ్యాలు, పోరాట పటిమను ప్రదర్శించాయని పేర్కొన్నారు. భారత్‌పై కన్నెత్తి చూస్తే మహా వినాశనం తప్పదనే విషయాన్ని ఉగ్రవాదులు, ఉగ్రవాద సంస్థలు, వాటిని ప్రోత్సహిస్తోన్న పాకిస్తాన్ గుర్తించిందని ప్రధాని మోదీ అన్నారు. జీవించడానికి ఏ ఒక్క అవకాశం కూడా వారికి లభించదని తేల్చి చెప్పారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత లక్ష్మణ రేఖ ఇప్పుడు అత్యంత స్పష్టంగా ఉందని, ఇప్పుడు మరొక ఉగ్రవాద దాడి జరిగితే, ముఖం పగిలేలా సమాధానం ఇస్తామని పునరుద్ఘాటించారు. సర్జికల్ స్ట్రైక్, మొన్నటి వైమానిక దాడుల సమయంలో ఈ విషయాన్ని రుజువు చేశామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహారాణా ప్రతాప్ వినియోగించిన గుర్రం చేతక్ కోసం రాసిన కొన్ని పంక్తులను ప్రధాని మోదీ ఉటంకించారు. ఆ పంక్తులు ఆధునిక భారతీయ ఆయుధాలకు కూడా సరిపోతాయని వ్యాఖ్యానించారు. వైమానిక దళం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను 100 శాతం ఖచ్చితత్వంతో, 20–25 నిమిషాల్లోనే నేలమట్టం చేసిందని, ఇది– దేశ రక్షణ సామర్థ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని చాటి చెప్పిందని అన్నారు. పాకిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద సంస్థలు, ఉగ్రవాదులపై దాడి చేయడమే తమ ఉద్దేశమని, ఆ దేశం మాత్రం సరిహద్దుల్లో ఉన్న పౌరులు, జనావాసాలు, పౌర విమానాలపై కాల్పులు జరిపిందని మోదీ ఆరోపించారు. ఇది పాకిస్తాన్ పన్నిన కుట్ర అని విమర్శించారు. పౌర విమానాలకు వాయుసేన ఎటువంటి హాని కలిగకుండా రక్షణగా నిలువగలిగారని చెప్పారు. పాకిస్తాన్ ఎదుర్కోలేని సరికొత్త, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తమ వద్ద ఉందని మోదీ పేర్కొన్నారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సవాళ్లు సైతం అదే స్థాయిలో ఎదురవుతున్నాయని చెప్పారు. సంక్లిష్ట, అధునాతన వ్యవస్థలను నిర్వహించడం, దాన్ని శతృతవులపై ఉపయోగించే సామర్థ్యం తమకు ఉందనే విషయాన్ని నిరూపించుకున్నారని అన్నారు.

## మన ఖజానా పెరగాలి

పన్ను ఎగవేతలను సమర్థవంతంగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, కృత్రిమ మేధను (ఏఐ) వినియోగించుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అన్ని శాఖల సమాచారంతో 'డేటా లేక్' ఏర్పాటు చేయాలని, ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. దీని ద్వారా పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ఎగవేతలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. బంగారం కొనుగోళ్లలో రాష్ట్రం ముందున్నప్పటికీ, పన్నుల రూపంలో ఆశించిన ఆదాయం రాకపోవడంపై దృష్టి సారించాలని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలకు, దాని విలువ నిర్ధారణకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. వేల కోట్ల విలువైన ఎర్రచందనం రాష్ట్రానికి ఒక వరం లాంటిదని, దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఖజానాకు భారీ ఆదాయం సమకూర్చుకోవచ్చని అన్నారు. కమిటీ ద్వారా ఎర్రచందనం నిల్వలు, వాటి విలువపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రవాణాను కఠినంగా నియంత్రించాలని, మద్యం సరఫరా నుంచి అమ్మకాల వరకు పూర్తి పారదర్శకత ఉండేలా రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. రవాణా శాఖ ఆదాయం ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉండటంపై దృష్టి సారించి, ఆదాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. నూతన ఎక్సైజ్ విధానం సత్ఫలితాలనిస్తున్నా, మరింత మెరుగుపడాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25) మే 11 నాటికి కేంద్రం నుంచి రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చాయని, ఇది గత ఏడాదితో పోలిస్తే 26 శాతం తక్కువని అధికారులు సీఎంకు వివరించారు. ఆదాయార్జన శాఖలన్నీ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి, రాష్ట్ర ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## ఆపరేషన్ కెల్లర్ ప్రకటించిన భారత్ ఆర్మీ

తొలి దాడిలోనే అతన్ని చంపేశారు. షోపియాన్ జిల్లా ఉగ్రవాద కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది. టీఆర్ఎఫ్ వంటి సంస్థలు స్థానిక యువతను రిక్రూట్ చేస్తూ, పౌరులు, భద్రతా బలగాలపై దాడులు చేస్తున్నాయి. ఈ ఆపరేషన్ ఈ ప్రాంతంలో ఉగ్రవాద బెదిరింపును తగ్గించడం శాంతి భద్రతలను పునరుద్ధరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆపరేషన్ ద్వారా, భారత భద్రతా బలగాలు ఉగ్రవాదుల ఆయుధ నిల్వలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, మరియు లాజిస్టిక్ మద్దతును ధ్వంసం చేయడానికి ప్రణాళికలు అమలు చేస్తున్నాయి.

జమ్మూ కాశ్మీర్‌లో స్థానిక ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి , అంతర్జాతీయ ఒత్తిడి నుండి లష్కర్-ఎ-తొయిబాను రక్షించడానికి ఏర్పాటు చేశారు. షాహిద్ కుట్టే హతం కావడం ఈ సంస్థ యొక్క నాయకత్వం మరియు ఆపరేషనల్ సామర్థ్యానికి పెద్ద దెబ్బ. ఇది భవిష్యత్ దాడులను నిరోధించడంలో, స్థానిక రిక్రూట్‌మెంట్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. షోకల్ కెల్లర్‌లో ఉగ్రవాదుల ఉనికి గురించి ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. షాహిద్ కుట్టే, అద్నాన్ షఫీ, హారిస్ నజీర్ ఈ ఆపరేషన్‌లో హతమయ్యారు. ఇది టీఆర్ఎఫ్, లష్కర్-ఎ-తొయిబా సామర్థ్యాన్ని బలహీనపరుస్తుందని ఆశిస్తోంది. ఆపరేషన్ కెల్లర్ ఇంకా కొనసాగుతోంది, షోకల్ కెల్లర్ ప్రాంతంలో ఉన్నవు ఉగ్రవాద ముప్పును తొలగించడానికి సైన్యం ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఈ ఆపరేషన్ భారత భద్రతా బలగాల ఇంటెలిజెన్స్ సామర్థ్యం, ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానాన్ని ప్రతిబింబిస్తుంది.

## కేటీఆర్‌కు నాయకత్వం ఇచ్చినా స్వాగతిస్తా

చాలా సార్లు చెప్పాను, ఎన్ని సార్లు అడిగిన ఇదే చెప్తాను అని స్పష్టం చేశారు. కేసీఆర్ రు మా అధ్యక్షుడు ఆయన చెప్పింది నేను తూ.చా. తప్పకుండా పాటిస్తానన్నారు. హరీష్ రావు ఇలా ప్రత్యేకంగా ప్రకటించడానికి కారణం సోషల్ మీడియాలో ఇటీవల కాలంలో హరీష్ రావు పార్టీ పెట్టబోతున్నారన్న ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఆయన పార్టీ మారుతారని కూడా చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఈ విషయాన్ని ఉధృతంగా ప్రచారం చేస్తోంది. తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే హరీష్ రావు మాత్రం ఇప్పుడు స్పందించారు. హరీష్ రావు ప్రకటనతో బీఆర్ఎస్ లో ఏదో జరిగిపోతోందన్న కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రచారానికి బ్రేక్ పడటం మరింత ఎక్కువగా ప్రచారం చేసే అవకాశాలు ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విషయంలో హరీష్ రావుకు ప్రాధాన్యత లభించలేదని ఆయనను పక్కన పెట్టారని చెప్పుకున్నారు. అయితే హరీష్ రావు మాత్ర ఎక్కడా పార్టీపై కానీ కేసీఆర్ పై కానీ లేదా కేటీఆర్ తో కానీ చిన్న అసంతృప్తి వ్యక్తం చేయలేదు. ఆయన ఎప్పుడూ పార్టీకి విధేయంగానే ఉన్నారు. ఇలాంటి టాపిక్ మీద స్పందించడం అంటే అవి మరింతగా ప్రచారం జరగడానికి అవకాశం పోయడమే. ఇప్పుడు అదే జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. హరీష్ రావుతో పాటు కవిత కూడా అసంతృప్తిగా ఉన్నారని కాంగ్రెస్ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. కవిత కూడా తనకు పార్టీలో ప్రాధాన్యం దక్కడం లేదని భావిస్తున్నారని అందుకే ఆమె తన జాగృతి సంస్థ ద్వారానే ఎక్కువగా కార్యక్రమాలు చేపడుతున్నారని అంటున్నారు. ఆమె కూడా సీఎం అవ్వాలన్న ఆశతో ఉన్నారని కాంగ్రెస్ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. మొత్తంగా బీఆర్ఎస్ ఫ్యామిలీలో ఏదో జరుగుతోందని జరుగుతున్న ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు బీఆర్ఎస్ ముఖ్యనేతలు చేస్తున్న ప్రయత్నాలు పెద్దగా ఫలించడం లేదు. పైగా ఇంకా ఇంకా పెరుగుతున్నాయి.

# భారత్‌పై భారీ కుట్ర

పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులే కారణం కావడం వాటిపై భారీగా దాడులు చేపట్టింది. 26 మంది పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులపై వైమానిక దాడులు సాగించింది భారత్. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగంపై పాతుకుపోయిన ఉగ్రవాద సంస్థలను పెకిలించివేసింది. అంతకు ముందు– పాకిస్తాన్‌పై పలు ఆంక్షలను విధించింది. అట్టారీ– వాఘా బోర్డర్‌ను మూసివేసింది. చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్లతో భారత్‌కు వచ్చిన, ఇక్కడ నివసిస్తోన్న పాకిస్తానీయులు కూడా తమ స్వదేశానికి వెళ్లిపోవాలంటూ ఆదేశాలు జారీ చేసింది. దాదాపుగా పాకిస్తానీయులందరూ స్వదేశానికి తిరుగుముఖం పట్టారు. అత్యవసర వైద్య చికిత్స, వ్యాపార కార్యకలాపాలు, ఇక్కడ నివసిస్తోన్న తమ బంధువులను కలుసుకోవడం, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి కారణాలతో తరచూ పలువురు పాకిస్తానీయులు విదేశాంగ, రక్షణ మంత్రిత్వ శాఖలు జారీ చేసే అధికారిక డాక్యుమెంట్లతో భారత్‌కు వచ్చిన వాళ్లందరూ అట్టారీ బోర్డర్ మీదుగా సరిహద్దులను దాటారు. ఈ పరిణామాల మధ్య ఇప్పుడు తాజాగా మరో భారీ కుట్ర వెలుగులోకి వచ్చింది. ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయంలో పని చేసే ఉద్యోగి ఒకరు భారత్‌లో విధ్వంసం సృష్టించడానికి వ్యూహాలు పన్నినట్లు తేలింది. హైకమిషన్ కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికార హోదాలో కొనసాగుతూనే చట్టవిరుద్ధ, కుట్రపూరక చర్యలకు పాల్పడినట్లు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. దీన్ని సకాలంలో గుర్తించింది కేంద్ర ప్రభుత్వం. ఇంటెలిజెన్స్ ద్వారా అందిన ఈ సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని కోణాల్లోనూ విశ్లేషించింది. పక్కా సమాచారాన్ని రాబట్టుకుంది. ఉగ్రవాద సంస్థలతో ఆ అధికారికి పరోక్ష సంబంధాలు ఉన్నాయని, దేశ భద్రతకు సంబంధించిన కొంత విలువైన సమాచారాన్ని వాళ్లకు చేరవేసినట్లూ నిర్ధారించుకుంది. దీనితో విదేశాంగ మంత్రిత్వ శాఖ అప్రమత్తమైంది. ఆ అధికారిని దేశ బహిష్కరణ చేసింది. 24 గంటల్లో దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఆదేశించింది. అలా వెళ్లకపోతే చట్టపరంగా చర్యలను తీసుకోవాల్సి ఉంటుందనీ హెచ్చరించింది. ఆ అధికారిని ఎహసాన్–ఉర్–రహీమ్ అలియాస్ డానిష్‌గా గుర్తించింది. ఐఎస్ఐ ఆపరేటివ్‌గా నిర్ధారించింది. రాయబార కార్యాలయ ఉన్నత ఉద్యోగిగా చలామణి అవుతున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ ధృవీకరించుకుంది. దేశ రక్షణ వ్యవస్థకు సంబంధించిన సమాచారాన్ని పాకిస్తానీయులకు చేరవేస్తోన్నాడనే కారణంతో పంజాబ్ పోలీసులు ఈ నెల 11వ తేదీన ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. అతన్ని విచారించగా, ఎహసాన్–ఉర్–రహీమ్ పేరు వెలుగులోకి వచ్చింది.

## మురళీ నాయక్ కుటుంబానికి వైఎస్ జగన్ పరామర్శ

మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాం అని వైసిపి అధినేత జగన్ చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మురళి నాయక్ కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మురళి నాయక్ కుటుంబానికి అండగా ఉంటుందని వైయస్ జగన్ పేర్కొన్నారు. జవాన్ చనిపోతే 50 లక్షల రూపాయలు ఇచ్చే సంప్రదాయం తమ ప్రభుత్వం ప్రారంభించిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తుందని వైయస్ జగన్ గుర్తు చేశారు.

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి తమ వంతుగా సహాయం చేస్తామని, అందుకే వైసీపీ తరఫున 25 లక్షల రూపాయలు ప్రకటించినట్టుగా ఆయన వెల్లడించారు. ఇదిలా ఉంటే నిన్న వీర జవాన్ మురళి నాయక్ అంత్యక్రియలు అధికార అంచనాలతో నిర్వహించారు. ప్రభుత్వం తరఫున వీరి కుటుంబానికి 5 ఎకరాల పొలం, 50 లక్షల రూపాయల నగదు, ఇంటి స్థలం, తండ్రికి ఉద్యోగం ప్రకటించారు. వ్యక్తిగతంగా పవన్ కళ్యాణ్ 25 లక్షల రూపాయల సాయాన్ని ప్రకటించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తదితరులు కల్లి తండాకు చేరుకుని మురళి నాయక్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఇక నేడు వారి కుటుంబాన్ని వైయస్ జగన్ పరామర్శించి 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.

## ఆ ప్రచారం నమ్మొద్దు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తాజాగా స్పందించారు. సిబిల్ స్కోర్ ఆధారంగా రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని అవన్నీ అసత్య ప్రచారాలేనని స్పష్టం చేశారు. సిబిల్ స్కోర్?తో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని భట్టి మండిపడ్డారు. గత కొన్ని రోజులుగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికలో సిబిల్ స్కోరును పరిగణలోకి తీసుకుంటారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న యువతలో తీవ్ర ఆందోళన నెలకొంది. గ్రామీణ యువతకు సిబిల్ స్కోర్?పై పెద్దగా అవగాహన ఉండదని అందుకే ఈ పథకం గైడ్ లైన్స్?లో సిబిల్ స్కోర్‌ను పరిగణలోకి తీసుకోవద్దనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ సిబిల్ స్కోరు వివాదంపై డిప్యూటీ సీఎం తాజాగా క్లారిటీ ఇచ్చారు. మంగళవారం రోజున భద్రాద్రి కొతగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో భట్టి విక్రమార్క పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాజీవ్ యువ వికాసం లాంటి పథకం భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేదని భట్టి తేల్చి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ల మీద వాళు నిలబడి స్వయం ఉపాధి సాధించుకుని ఎదగడానికి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని గానీ, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని భట్టి విక్రమార్క తీవ్ర విమర్శలు చేశారు. దీంతో గత పదేళ్లలో తెలంగాణ యువత నిరాశ, నిస్పృహల్లో బతికిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత 52 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వెల్లడించారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించినట్లు గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

## నైరుతి రుతుపవనాలొచ్చేశాయ్

వర్షపాతం ఉంటాయని తెలిపింది. అలాగే వాయువ్య పసిఫిక్ మహాసముద్రంపై సాధారణం కంటే ఎక్కువ పీడనం ఉండటం వంటి అంశాలు రుతుపవనాల రాకను సూచించే ముఖ్య కారకాలు అని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్ర ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు తెలిపారు. ప్రస్తుతం దేశంలో వాతావరణ పరిస్థితులు ముందస్తు రుతుపవనాల రాకకు అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ విభాగం ఛీఫ్ తెలిపారు.

వీటి ప్రభావంతో కేరళలో రుతుపవనాల ప్రారంభం ఖాయమని ఆయన తెలిపారు. ప్రస్తుత గాలి పరిస్థితులు చూస్తుంటే రుతుపవనాలు బలపడే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. భారత వాతావరణ నమూనా, అనేక ఇతర ప్రపంచ వాతావరణ నమూనాలు రెండూ ఈ విషయంలో ఏకాభిప్రాయంలో ఉన్నాయన్నారు. ఈ లెక్కన చూస్తే జూన్ 1 కి ముందే కేరళలో వర్షాల రాక ఖాయంగా తెలుస్తోంది.

## చార్మినార్ వద్ద అట్టహాసంగా హెరిటేజ్ వాక్

ఫోటోషూట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాన్స్‌లు చేస్తూ హుషారెత్తించారు. అనంతరం చార్మినార్ సమీపంలోని చుడీ బజారులో ఎంపిక చేసిన వివిధ రకాల గాజులు, ముత్యాల హారాలు తదితర అలంకరణ వస్తువుల షాపింగ్ చేశారు. హైదరాబాద్ బ్యాంగిల్స్, ముజీబ్ బ్యాంగిల్స్, కన్హయ్యలాల్, మోతిలాల్ కర్వా, గోకుల్ దాస్ జరీవాల, కె.ఆర్.కాసత్, జాజు పెరల్స్ ఏ.హెచ్ జరీవాల, అఫ్జల్ మియా కర్చోబే వాలే దుకాణాల్లో వస్తువులు కొనుగోలు చేశారు. గాజులు తయారు చేసే విధానాన్ని స్వయంగా పరిశీలించారు.

అనంచరం ప్రసిద్ధ చౌమహల్లా ప్యాలెస్‌ను అందాల పోటీల పోటీదారులు సందర్శించారు. అక్కడ సంగీత విభావరి ఆస్వాదించి డిన్నర్ చేశారు. మిస్ వరల్డ్ పోటీదారులకు మెహందీ వేయడానికి, నిజామియా సంప్రదాయ దుస్తులను కూడా ధరించడానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. చౌమహల్లా ప్యాలెస్‌లో నిజాం వాడిన వస్తువులు, ఫొటోలను తిలకించారు. ఈ డిన్నర్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు.

## మన మిత్రతో మరింత మెరుగైన సేవలు

**రాయచోటి :** వాట్సాప్ ద్వారా ప్రభుత్వ పాలనలో భాగంగా వాట్సాప్ మనమిత్ర స్టాండీని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మంగళవారం రాయచోటి కలెక్టరేట్లో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం, వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తోందన్నారు. వాట్సాప్ ద్వారా ప్రస్తుతం దాదాపు 300కు పైగా ప్రభుత్వ సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను పొందేందుకు 9552300009 నెంబర్ కు వాట్సాప్ లో "హాయ్" అనే మెసేజ్ పెడితే సరిపోతుందని, తర్వాత వాట్సాప్ లో వచ్చే సూచనల ప్రకారం ప్రజలు తమకు కావలసిన సేవలను పొందచ్చన్నారు. ఈ వాట్సాప్ నెంబర్ ద్వారా రెవెన్యూ, ఏపీఎస్ఆర్టీసీ, టీటీడీలో బుకింగ్, అన్నా క్యాంటీన్లో టోకెన్ బుకింగ్, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ స్టేటస్, పంచాయతీరాజ్ సేవలు, తదితర సేవలను పొందొచ్చన్నారు. ఈ సందర్భంగా జి ఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి మాట్లాడుతూ వాట్సాప్ మనమిత్ర స్టాండిలను ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేస్తామని, దానిమీద ఉన్న క్యూ ఆర్ కోడును స్కాన్ చేయడం ద్వారా లేదా 9552300009 నెంబర్కు వాట్సాప్ లో హాయ్ మెసేజ్ పెట్టడం ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ ను ఉపయోగించుకోవచ్చు అన్నారు. ప్రజలకు అవసరమైన వివిధ పౌర సేవలను సులభంగా మరియు సమర్థవంతంగా అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ వార్డు సచివాలయ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి, ఆ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.అనంతరం పౌరసరఫరాల శాఖ అధికారితో జిల్లాలో అమలవుతున్న పౌరసరఫరాల శాఖ పనితీరుపై సమీక్ష చేశారు కలెక్టర్ (పౌరసరఫరాలు), అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు నిత్యఅవసర వస్తువుల ధరలు నియంత్రించేనీదుకు చర్యలు తీసుకొంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తెలిపారు. ది. తేది. 12.05.2025 న ఆయన తన కార్యాలయములో హోల్ సేల్ వ్యాపారులతో సోమవారం సమావేశము నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపిక చేసిన 22 రకాల నిత్యవసర సరుకులు, మరియు కూరగాయలు మరియు 16 రకాల ఇతర నిత్యవసర వస్తువుల ధరలు సేకరిస్తున్నట్లు తెలిపినారు. ప్రతి దుకాణము వద్ద సరుకుల ధరల పట్టిక, ఆదే విధనీగా నిల్వల వివరాలు ప్రచురించాలన్నారు కేంద్ర ప్రభుత్వ పోర్టల్ పై నిల్వ వివరాలు, నమోదు చేయాలని చెప్పారు. అక్రమనీగా సరుకులు నిల్వ ఉంచి నల్లబజారుకు తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకొంటామని తెలియజేయడమైనది.నిత్యఅవసర వస్తువుల ధరలు ప్రస్తుతనీ నిలకడవున్నాయని, ఇటేవల ఇండియా పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపద్యంలో నిత్యఅవసర వస్తువుల లభ్యత, ధరల పై సామజిక మధ్యమాలలో వస్తున్న వార్తలను నమ్మ వద్దని, అలాగే పెట్రోల్, డీజిల్ ఎటువంటి కొరత లేదని తెలియజేసినారు.

## రామప్ప సరస్సు, దేవాలయంను విధ్వంసం చేసే కుట్ర చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**- రామప్ప ప్రాంతంలో నిర్వహించే ఓపెన్ కాస్ట్ మైనింగ్ ను బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుంది**

**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.**

**.నర్సంపేట** యునెస్కో గుర్తింపు పొందిన కాకతీయ కళా సంపద రామప్ప దేవాలయం,రామప్ప సరస్సును విధ్వంసం చేసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించాడు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ,దీన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలుపుతూ,కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రామప్ప పరిసరాల్లో బొగ్గు మైనింగ్ గురించి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన తెస్తే తీవ్రంగా వ్యతిరేకించారని అన్నాడు.అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన బొగ్గు నిల్వలు అక్కడ లేవని సాధారణ నిలువలు మాత్రమే ఉన్నాయని నాడే బి ఆర్ ఎస్ తేల్చి చెప్పిందన్నాడు.చరిత్ర కలిగిన రామప్ప సరస్సు, దేవాలయం విధ్వంసానికి గురై అవకాశం ఉన్నందున కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీవ్రంగా వ్యతిరేకించారని వివరించాడు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయం లో దేవాదుల ఫేజ్ – 3 లో భాగంగా 9 టీఎంసీ ల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటు చేసారని,నర్సంపేట ప్రాంతానికి రామప్ప– పాకాల, రామప్ప – రంగయి చెరువులకు ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు ఇవ్వటం జరిగిందన్నాడు.రామప్ప బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా భూపాలపల్లి జిల్లాకు,లక్నవరం సరస్సు సమ్మక్క సారలమ్మ జాతర నిర్వాణలో భాగంగా జంపన్న వాగులోకి నీరు విడుదల చేసే విధంగా ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని తెలిపాడు.రామప్ప పరిధిలో ఇలాంటి ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల ప్రాజెక్ట్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని,రామప్ప చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి ఓపెన్ కాస్టు చేయకూడదని నిబంధనలు ఉన్నా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ ప్రభుత్వం ఇటీవల జియాలాజికల్ సర్వే నిర్వహించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నాడు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్**

**బయ్యారం, మహబూబాబాద్ :** యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినంద నీయమని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ ఉమ్మడిగా మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా వ్యాప్త కార్యక్రమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, డిఎస్పి తిరుపతిరావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్ర ప్రసాద్ , ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలందించాలి

**జయశంకర్ భూపాలపల్లి** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ఆస్పత్రిలో పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వారి వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్సను అందించారని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సూచించారు. అనంతరం ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తదితర విషయాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎమ్మెల్యేకు వివరించారు. అట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్వహించిన అంతర్జాతీయ నర్సు దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి వెనకాల ఉన్న చిన్న పిల్లల విభాగాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## స్కిల్ యూనివర్సిటీ పనులను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు

**రంగారెడ్డి** యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ" నిర్మాణ పనులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై గుత్తేదారు సంస్థ ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య ఏర్పడిన అంతరాన్ని తగ్గించి, తెలంగాణ యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతోనే "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ"ని ఏర్పాటు చేశామని వివరించారు. దశల వారీగా శిక్షణార్థులకు అవసరమైన భవనాలు, ఇతర మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చి ఇక్కడ తరగతులు ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ వీసీ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు, ఓఎస్డీ కం రిజిస్ట్రార్ చమాన్ మెహతా, ఇతర ఉన్నతాధికారులు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పొల్లాచి లైంగిక వేధింపుల కేసు.. 9 మందికి జీవిత ఖైదు

**చెన్నై** తమిళనాడులోని పొల్లాచి లైంగిక వేధింపుల కేసులో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. తీర్పు కోసం ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న బాధితులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను దోషులుగా నిర్ధారించిన కోయంబత్తూరు మహిళా ప్రత్యేక కోర్టు.. వారికి జీవిత ఖైదు విధించింది. బాధిత మహిళలకు రూ.85 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. 2019 కేసులో ఈ ముఠా మహిళలను స్నేహం పేరుతో ప్రలోభపెట్టి లైంగిక వేధింపులకు గురిచేసి బ్లాక్‌మెయిల్ చేసింది. ఓ బాధితురాలు దొంగతనం ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత ఈ కేసు మొదట వెలుగులోకి వచ్చింది. దర్యాప్తు సమయంలో పోలీసులు లైంగిక వేధింపుల ఘటనలను గుర్తించారు. తర్వాత లైంగిక దాడుల వీడియోలు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం కావడంతో తమిళనాడు అంతటా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది, అప్పటి పాలక ఏఐఏడీఎంకేపై నిరసనలు, రాజకీయ వ్యతిరేకతకు దారితీసింది. ఆటీఐ, ఇతర ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ర్యాలీ చేసి, మహిళల భద్రతను కాపాడటానికి న్యాయం, వ్యవస్థాగత సంస్కరణల కోసం పిలుపునిచ్చాయి.ప్రారంభంలో ఈ కేసును క్రైమ్ బ్రాంచ్, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (అః–అఎఆ) దర్యాప్తు చేసింది. తరువాత తీవ్రమైన ప్రజా ఒత్తిడితో ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (అఃఎ)కి బదిలీ చేశారు. అప్పటి నుంచి ఆరేళ్లుగా ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న సిబిఐ.. అన్ని ఆధారాలను సేకరించి కోర్టుకు సమర్పించారు. దీంతో మహిళా కోర్టు జడ్జీ జస్టిస్ నందిని దేవి.. నిందితులుగా ఉన్న తిరునావుకరసు, శబరీషన్, వసంత కుమార్, సతీష్, మణివన్నన్, హరన్‌పాల్, బాబు, ఆరులనాథం, అరుణ్ కుమార్ లను భారత శిక్షాస్మృతిలోని బహుళ సెక్షన్ల కింద దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదు విధించింది.

# సంపాదకీయం

## మటన్ లివర్ తినడం వలన ఉపయోగాలు



ప్రస్తుతం జోమాటో స్విగ్గీ లాంటివి అందుబాటులోకి వచ్చిన తర్వాత కూర్చున్నా చోట నుంచే ఆహారం మనకు అందుబాటులోకి వచ్చేస్తుంది. కాలు కలిపేపనికూడాలేదు రోజురోజుకు మాంసాహారం తినేవారిసంఖ్య పెరుగుతూ వొస్తుంది శాకాహారం అంటే చిన్నచూపుగా చూస్తున్నారు స్నేహితులతో కలిసి పార్టీ చేసుకోవాలన్నా చివరకు ఇంట్లో శుభాకార్యం ఉన్న మాంస హారమే పెడుతున్నారు. కొంతవరకే బాగుంటుంది మాంసాహారం ఎక్కువగా తిన్న అనారోగ్యమే కల్గుతుంది. చికెన్ ఐనా మటన్ ఐనా అందరూ లివర్ తింటున్నారు.

### దానివల్ల ఉపయోగాలు

### అత్యంత ధనిక ఆహారం

మటన్ లివర్ ఐరన్ కు అత్యంత ధనిక ఆహారం రక్తహీనతను నివారించడమికి శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సీజన్ ను సరఫరా చెయ్యడానికి ఎంతో అవసరం విటమిన్ బి 12రోగ నిరోధక శక్తిని పెంచడంలో నరాల ఆరోగ్యానికి కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మటన్ లివర్ లో ఇది ఉంది. విటమిన్.( ఎ)కళ్ళ ఆరోగ్యానికి. చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మటన్ లివర్ లో విటమిన్ దింతో పాటు ఇతర కొవ్వు కరిగే విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. విటమిన్ లివర్,జింక్, కాపర్ వంటి ముఖ్యమైన ఖనిజా లకు నిలయం ఈ ఖనిజాలు ఎంజిమ్ ల వివిధ రసాయన ప్రక్రియలను సమతుల్యం చేయడంలో సహాయ పడుతాయి.

### ఐరాన్ అధికంగా ఉంటుంది

ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనతతోబాధపడే వ రికి మటన్ లివర్ అద్భుతమైన ఆహారం ఇందులో ఉండే విటమిన్ బి 12రోగ నిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్.(ఎ) కళ్ళ ఆరోగ్యాన్ని కపాడడంలో సహాయ పడుతుంది. చర్మనీ మెరుగు పరుస్తుంది. విటమిన్ లివర్ లోని ప్రోటీన్ కాండరాల పెరుగుదలకు మరమ్మతులకు ఎంతో అవసరం శరీరంలోని అవసరమైన శక్తిని అందిస్తుంది.

### వైద్యుల సలహా మేరకు తీసుకోవాల్సిన వారు:

మటన్ లివర్ లో కొలస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టికొలస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు తక్కువ మొత్తంలో తీసుకోవాలి. మూత్రపిండల సమస్య ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోని తినాలి గర్భవతులు మరియు పాలిచే తల్లులు వైద్య సలహా తీసుకోవడం మంచిది మటన్ లివర్ ఎంత పోషకాలైన గాని అయినా మితంగా తినడమే మంచిదని వైద్యులు పోషకహార నిపుణులు తెలియ జేస్తున్నారు.

# నగరంలో నయ వంచకులున్నారు

## – అమ్మాయిలు తస్మాత్ జాగ్రత్త

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ పోలీసులు.ఇది ఎవరో ఎక్కడో చెప్పిన విషయం కాదు! సాక్షాత్తు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిషా వెల్లడించారు.ఎంతటి కరుడు కట్టిన నేరస్థుడైన చిన్న క్లూ తోఅడ్డంగా దొరికిపోతాడు.తెలంగాణ రాష్ట్ర పోలిసులు ఎన్నో చిక్కు ముడిలు విప్పిన ఘనులు.నేరం ఎంత పెద్దదైనా నేరస్తులు కరుడు కట్టిన వ్యక్తులైన ఇరవై నాలుగు గంటల్లో కేసు క్లోజ్.దటిజ్ అవర్ పోలీస్ అంటున్నారు తెలంగాణ ప్రజలు.క్షణికావేశంలో నేరాలు ఘోరాలు చేస్తూ జైలు పాలౌతున్న యువత.ఈ నేపథ్యంలో బాచుపల్లిలో చోటు చేసుకున్న సంఘటననే ఓ ఉదాహరణ: అభం శుభం తెలియని ఓ అమ్మాయి పై అత్యాచారానికి పాల్పడిన ఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఝూర?ండ్ కు చెందిన ఓ యువతి చెన్నై లోని ఓ యూనివర్సిటీలో బయో మెడికల్ ఫైనల్ ఇయర్ చదువుతుంది.అలాగేహైదరాబాద్ బాచుపల్లికి చెందిన అజయ్ చెన్నైలోని అదే యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్నాడు.ఇద్దరూ ఒకే యూనివర్సిటీలో చదువుతుండడంతో స్నేహితులు అయ్యారు.బయో మెడికల్ ఫైనల్ ఇయర్ చదువుతున్న సదరు యువతి హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో ఇంటర్నల్షిప్ చేసేందుకు మే 3 న నగరానికి వచ్చింది.అయితే తనకు హైదరాబాద్ లో ఎవ్వరూ తెలియకపోవడంతో తనకు హాస్టల్ లో ఓ రూమ్ చూసిపెట్టాలని తన ఫ్రెండ్ అజయ్ను కోరింది.అజయ్ కేపీహెచ్ బీ కాలనీలో గల ఉమెన్స్ హాస్టల్ లో అద్దెకు రూమ్ చూసి తనను రైల్వే స్టేషన్ లో పికప్ చేసుకుని హాస్టల్ కు తీసుకువెళ్ళాడు.తరువాత పథకం ప్రకారం హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా చిన్న పార్టీ చేసుకుందాం అంటూ మా



ఇంటికి వేళ్దాం వస్తావా అంటూ అమ్మాయిని కోరడంతో అమ్మాయి సరే అంటూ అజయ్ తో బయలుదేరింది. అయితే అంతకు ముందే అజయ్ తన ఫ్రెండ్ హరికీ అమ్మాయి వస్తున్న విషయం చెప్పి ఒక రూము కావాలని విజ్ఞప్తి చేయడంతో,అందుకు హరిని జాంపేట్ రాజీవ్ గృహకల్పలో తాను అద్దెకు తీసుకున్న రూమ్ ఉందని అక్కడకు వెళ్లామని తెలిపాడు.హాస్టల్ నుండి అమ్మాయితో వచ్చిన అజయ్ తన ఫ్రెండ్ హరిని ఆ అమ్మాయికి పరిచయంచేశాడు.రూముకు వెళ్లేముందు ముగ్గురు కలిసి ప్రగతి నగర్ లోని ఓ వైన్ షాప్ లో వోడ్కా తీసుకుని రాజీవ్ గృహకల్ప లోని రూముకు వెళ్లి అదే రోజు అర్ధ రాత్రి ముగ్గురు కలిసి ఫుల్లుగా తాగారు.అమ్మాయి మత్తులో ఉండగానే హరిని బయటికీ పంపి అజయ్ ఆ అమ్మాయితో శారీరకంగా గడిపాడు.ఆ తర్వాత అజయ్ ప్లాన్ ప్రకారం




బయటికీ వెళ్లగా మత్తులో ఉన్న సదరు యువతి పై హరి బలవంతం గా రేప్ చేశాడు.మత్తులో నుంచి కోలుకున్న యువతి తనపై హరి అత్యాచారం చేస్తున్న విషయం గమనించి గట్టిగా అరిచింది.దీంతో విషయం రాజీవ్ గృహకల్ప బ్లాక్ లో నివాసం ఉంటున్న ప్రజలకు తెలియడంతో ముగ్గురిని పట్టుకుని బాచుపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాచుపల్లి సిఐ ఉపేందర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అబ్బాయిలను అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. అమ్మాయికీ వైద్య పరీక్షలు నిర్వహించి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి అమ్మాయిని స్వంత రాష్ట్రానికి పంపించారు.బాదితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు.అలాగే గుర్తు తెలియని వ్యక్తులను, స్నేహితులను తొందరపడి నమ్మవద్దని పోలీసులు సూచించారు.ఒకవేళ ఎదుటి వారి పై ఏమైనా అనుమానం ఉంటే వీలైనంత త్వరగా “100”కి సమాచారం ఇవ్వాలన్నారు.

# బలోచిస్తాన్ చరిత్ర ఏంటి ?

## ప్రత్యేక దేశాన్ని బలోచిస్థాన్ ప్రజలు ఎందుకు కోరుకుంటున్నారు ?

పహల్గాం దాడి తర్వాత ఇండియా పాకిస్థాన్ పై విజయవంతంగా దాడులు ఉగ్రవాద శిబిరాలను, ఉగ్రవాద కేంద్రాలను , ఉగ్రవాదులను మట్టుబెట్టింది.ఇది జరిగిన తర్వాత పాక్ భారత్ పై డ్రోన్లు, యుద్ధ విమానాలు, క్షిపణులతో దాడులకు పాల్పడేందుకు సిద్ధమయింది. అయితే మన ఆర్మీ ఆ ప్రయత్నాలను నిర్వీర్యం చేసి విజయం సాధించింది. ఈ తరుణంలో బలుచిస్తాన్ ఆర్మీ పాక్ పై దాడులకు పాల్పడింది. బలుచిస్థాన్ ప్రాంతం తమ ఆధీనంలోకి వచ్చిందని ప్రకటించుకుంది. అయితే అసలు బలుచిస్థాన్ చరిత్ర ఏంటి. ఏందుకు వారు ప్రత్యేక దేశం కోరుకుంటున్నారో తెలుసుకుందాం.బలోచిస్థాన్ పేరుకు అర్థం ఏంటంటే...?బలోచిస్థాన్ అనే పదం బలుచ్ , స్థాన్ అనే రెండు పదాల కలయికతో ఏర్పడింది. బలుచ్ అనేది ఆ ప్రాంతంలో నివసించే ప్రజల్ని సూచిస్తుంది. వీరు ఇండో – ఇరాన్ మూలాలు కలిగి ఉన్న గిరిజనులు. వీరు బలోచి భాషను మాట్లాడతారు. బలో అంటే బల్ అంటే బలోచ్ ప్రజలను ఓచ్ అంటే పాత ఇరానియన్ భాష ప్రకారం జాతి లేదా సమూహం అనే అర్థం వస్తుంది. ఇస్తాన్ అనేది పర్షియన్ పదం. అంటే ప్రత్యేక ప్రాంతం లేదా దేశం అనే అర్థం వస్తుంది. బలోచిస్తాన్ అంటే పాకిస్థాన్ లాగా బలూచ్ ప్రజలు నివసించే దేశం అనే అర్థం వస్తుంది.బలోచిస్థాన్ చరిత్ర లోకి వెళ్తే...బలోచిస్థాన్ చరిత్రలోకి వెళ్తే 1839లో బ్రిటిష్ సైన్యం కలత్ పై దాడి చేసింది. కలత్ అంటే ఇప్పుడు బలోచిస్థాన్ ప్రాంతాన్నే నాడు కలత్ గా పిలిచేవారు. కలత్ ను మీర్ మెహ్రాబ్ ఖాన్ అహ్మద్ జాయ్ 1817 నుండి 1839 వరకు పాలించారు. బ్రిటీష్ వారు ఆఫ్ఘనిస్తాన్ పై దాడి చేసినప్పుడు కలత్ రాజు మీర్ మెహ్రాబ్ ఖాన్ అందుకు ఆంగ్లేయులకు సహకరించలేదు. ఈ కారణంగా 1839 లో కలత్ పై బ్రిటీషర్లు దాడి చేసి మెహ్రాబ్ ఖాన్ ను చంపివేశారు. స్థానిక గిరిజన సర్థార్ నాయకులతో ఈ ప్రాంతాన్ని ఆంగ్లేయ పాలకులు తమ అదుపులో పెట్టుకున్నరు. ఇది బలోచ్ గిరిజన ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. ఈ కారణంగా తరచూ ఆంగ్లేయులపై వీరు తిరుగుబాటు చేసే రు. 1920ల నాటికి బలోచ్ జాతీయవాదానికి అంకురార్భణ జరిగింది. ప్రజల్లో తీవ్ర స్వాంతంత్ర కాంక్ష పెరిగింది.1929లో అంజుమన్ – ఎ– ఇత్తెహాద్ – ఎ– బలోచిస్తాన్ అనే సంస్థ పురుడు పోసుకుంది. ఈ సంస్థ బలోచ్ సంస్కృతిని కాపాడటం, కలోత్ రాజ్య స్వతంత్ర కోసం అంటే బలోచిస్థాన్ ఏర్పాటు డిమాండ్ లక్ష్యంగా పని చేయడం ప్రారంభించింది. వలస రాజ్యాలకు స్వాతంత్రం ఇచ్చే సమయానికి అంటే భారత దేశ విభజన సమయానికి కలత్ రాజ్యం మీర్ అహ్మద్ యార్ ఖాన్ నాయకత్వంలో స్వతంత్ర దేశంగా ప్రకటించుకుంది. సాక్షాత్తు పాకిస్థాన్ పితగా చెప్పుకునే మహమ్మద్ అలీ జిన్నా ఈ డిమాండ్ కు మద్ధతు ఇవ్వడం గమనార్హం. కలత్ స్వతంత్రతను ముస్లింలీగ్ గౌరవిస్తుందని 1947 ఆగష్టు 11వ తేదీన ఇరువురు నేతల మధ్య ఒప్పందం కుదిరింది. కాని పాకిస్థాన్ ఈ ఒప్పందాన్ని తుంగలో తొక్కి 1948 మార్చి 27వ తేదీన తమ సైన్యంతో కలత్ ను బలవంతంగా ఆక్రమించుకుంది. విలీన ఒప్పందంపై సంతంకం చేయాలని కలత్ నేతలపై ఒత్తిడి ప్రారంభించింది. దీంతో కలత్ భారతదేశంలో కలిసేందుకు సిద్ధమవుతోందని అయితే బౌగోళిక పరిస్థితుల దృష్ట్యా సాధ్యం కాదని భారత దేశ నాటి ప్రధాని నెహ్రూ తిరస్కరించారన్న వార్తలు వచ్చాయి.మహమ్మద్ ఆలీ జిన్నా సూచన మేరకు 1948 లో సైనిక చర్య చేపట్టి బలవంతంగా మీర్ అహ్మద్ యార్ ఖాన్ ను కరాచి తీసుకెవెళ్లి పాకిస్తాన్ లో విలీనం అయినట్లు సంతంకం పెట్టించారు. దీన్ని బలోచ్ ప్రజలు , ప్రిన్స్ అబ్దుల్ కరీం తిరస్కరించి 1948లో గెరిల్లా దాడులకు దిగి తిరుగుబాటు చేశారు. అయితే పాక్ సైన్యం ఈ తిరుగుబాటును అణిచి వేసి కరీంను జైల్లో పెట్టింది.అలుపెరుగకుండా పాక్ పై తిరుగుబాట్లు చేస్తోన్న బలోచిస్థాన్ వాదులుపాక్ పై పైన చెప్పుకున్నట్లు తొలి తిరుగుబాటుకు 1948లో ప్రిన్స్ అబ్దుల్ కరీం నేతృత్వం వహించారు. ఆయన అరెస్టు తర్వాత 1958-59 కాలంలో నౌషెరా ఖాన్ నాయకత్వంలో మరో తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటుకు కారణం బలోచిస్తాన్ లో పాక్ సైన్యం చేస్తోన్న ఆకృత్యాలు, ఆధిపత్య ధోరణికి, రాజకీయ నేతలపై ఉక్కుపాదం మోపడం వంటి చర్యలను వ్యతిరేకిస్తూ జరిగింది. ఆ తర్వాత 1963 నుండి 1969 వరకు బలోచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ తిరుగుబాటుకు నాయకత్వం వహించింది. పాక్ జైళ్లలో ఉన్న బలోచిస్థాన్ ఖైదీల విడుదల, బలోచ్ లోని గ్యాస్ సహా ఇతర వనరుల విషయంలో సమాన వాటా ఇవ్వాలని , వన్ యూనిట్ విధానం రద్దును డిమాండ్ చేస్తూ అంటే బలోచిస్థాన్, సింధ్, ఖైబర్ ఫఖ్తూన్ ఖ్వా, అప్పటి తూర్పు పాకిస్థాన్, పంజాబ్ రాష్ట్రాలను కలిపివేసి కేంద్రపాలన ఏర్పాటు చేయాలని 1955 నుండి 1970 వరకు పాక్ పాలకులు వన్ యూనిట్ విధానం కోసం ఆలోచన చేశారు. దీన్ని అన్ని రాష్ట్రాల వారు తమ సంస్కృతి, భాష, సంప్రదాయాలు కాలగర్భంలో కలిసిపోతాయని విభేదించారు.చివరకు 1970లో ఇది రద్దు చేయడం జరిగింది. ఈ డిమాండ్లపై బీఎల్ఎఫ్ పాక్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసింది. దీనికి షేర్ మహమ్మద్ బిజ్రానీ మర్రీ నాయకత్వం వహించారు. ఇతను పరారీ అనే గెరిల్లా యుద్ధ సంస్థను ఏర్పాటు చేసి పాక్ సైన్యంపై దాడులు చేశారు. చివరకు 1969 పాక్ సైన్యం– బీఎల్ఎఫ్ ల మధ్య కాల్పుల విరమణ జరిగింది. వన్ యూనిట్ విధానం రద్దు అయింది. ఈ గెరిల్లా వార్ లో పాల్గొన్న తిరుగుబాటు దారులకు పాక్ ప్రభుత్వం క్షమా బిక్ష ప్రకటించింది. ఆ తర్వాత 1973-77 కాలంలో తీవ్రమైన స్థాయిలో తిరుగుబాటు జరిగింది. దీనికి ఖైర్ బక్ష్ మారీ, అతాఉల్లా మెంగల్ వంటి స్థానిక గిరిజన సర్థార్ లు నాయకత్వం వహించారు. ఇందుకు ప్రధాన కారణం జుల్ఫికర్ ఆలీ భుట్టో ప్రభుత్వం బలోచిస్తాన్ ప్రభుత్వాన్ని రద్దు చేసింది. ఇరాక్ నుండి బలోచ్ వాదులకు ఆయుధాలు అందుతున్నాయని వారిపై సైనిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో 80 వేల సైనికులు పాల్గొన్నారంటే బలోచ్ తిరుగుబాటు ఎంత పెద్ద స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ దాడుల్లో బలోచ్ వాదులు ఏడు వేల నుండి పది వేల మంది మరణించినట్లు చెప్తారు. అదే రీతిలోపాక్ సైన్యంలోను మూడు నుండి ఐదు వేల మంది మరణించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత జియా ఉల్ హక్ జుల్ఫికర్ ఆలీ భుట్టోను సైనిక చర్య ద్వారా దింపి అధికారంలోకి రావడంతో ఈ సమస్యను రాజకీయంగా పరిష్కరించడానికి సిద్ధపడటం, బలోచ్ నాయకులు ఆఫ్ఘాన్ లో శరణార్ధులుగా వెళ్లడంతో ఈ తిరుగుబాటు ముగిసింది. ఇక ఆ తర్వాతి తిరుగుబాటు ప్రస్తుత పరిస్థితులకు దారి తీసిన తిరుగుబాటుగా చరిత్రకారులు చెబుతారు.2006లో నవాబ్ అక్బర్ బుగ్టి హత్యతో బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పెద్ద ఎత్తున తిరుగుబాటు లేవదీసింది. బలోచిస్థాన్ లో జనరల్ ముషారఫ్ సైనిక స్థావరాలు పెంచడం, చైనా పాక్ ఆర్థిక కారిడార్ సీపెక్ ప్రాజెక్టును ప్రారంబించడం వంటి చర్యలు బలోచిస్థాన్ ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసాయి. తమ వనరులు కొల్లగొడుతున్నారని, తమకు సరైన వాటా రావడం లేదని, పంజాబీల ప్రాబల్యం పెరుగుతుందన్న కారణాలతో బలోచీవాదులు తిరుగుబాటుకు సిద్ధమయ్యారు సీపెక్ ప్రాజెక్టుల్లో బలోచిస్థానేతరులకు ఉపాధి కల్పించడం వంటివి చర్యలు ఆగ్రహాన్ని తెప్పించాయి. అయితే దీన్ని వ్యతిరేకించిన మాజీ ముఖ్యమంత్రి , గవర్నర్ గా పని చేసిన నవాబ్ అక్బర్ బుగ్టి హత్య కావడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. ఇతను వనరుల్లో సమాన వాటాను డిమాండ్ చేశారు. అంతే కాకుండా గ్వాదర్ పోర్టు నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అతని హత్య బలోచిస్థాన్ ఉద్యమాన్ని మరో ఎత్తుకు తీసుకెళ్లింది.బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఏర్పాటు ?బలోచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ 2000 దశకంలో ఏర్పాటు అయింది. ఇది సాయుధ గెరిల్లా యుద్ధ నైపుణ్యం కలిగిన సంస్థగా దీన్ని రూపొందించారు. 1973 -77 కాలంలో బలోచిస్థాన్ తిరుగుబాట్లకు నాయకత్వం వహించిన ఖైబర్ బక్ష్ మర్రీ కుమారుడు మీర్ బలచ్ మర్రీ ఈ బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఓ రకంగా చెప్పాలంటే ఇతని తండ్రి ఖైబర్ బక్ష్ మర్రీ బలోచీల జాతీయవాద ఉద్యమానికి ఓ ముఖ్య ప్రేరణగా నిలిచారు. అతని కూమారుడి సారధ్యంలో ఈ బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ స్వయం పరిపాలన, ప్రత్యేక దేశం అనే డిమాండ్ తో పురుడు పోసుకుంది. ఈ సంస్థ ఆధునిక గెరిల్లా యుద్ధ తంత్రాలను పుణికిపుచ్చుకుంది. జనరల్ ముషారఫ్ సైనిక చర్యలు, బలోచ్ ప్రాంతంలో సైనిక స్థావరాలు ఏర్పాటు కావడం, బలోచ్ నేతలు, కార్యకర్తలు అదృశ్యం కావడం, హత్యలు కావించబడటం , పాక్ – చైనా ఆర్థిక కారిడార్ సీపెక్ లో భాగంగా గ్వాదర్ పోర్టు నిర్మాణం, గ్యాస్, గోల్డ్ వంటి సహజవనరులు తరలించడం, వీటిని ఖండిస్తున్న నవాబ్ అక్బర్ బుగ్టి హత్య తో బీఎల్ ఏ సంస్థ తన ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.పాక్ సైన్యం పైన, చైనా ప్రాజెక్టులపైన దాడులకు బీఎల్ ఏ దిగింది. ఇలా అంతర్జాతీయంగా బీఎల్ఎ బలోచిస్థాన్ దేశం ఏర్పాటు పై తన పోరాటం చేస్తూనే ఉంది.

అవకాశం చిక్కినప్పుడల్లా పాక్ సైన్యం పైన, పాకిస్థాన్ లో బాంబులు పేల్చడం వంటి చర్యలతో తమ డిమాండ్ అంతర్జాతీయంగా చర్చ జరిగేలా పోరాటం చేస్తూనే ఉంది. ఈ సంస్థ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన మీర్ బలచ్ మర్రీ 2007లో నాటో దాడుల్లో మరణించారు. ఆ తర్వాత ఈ సంస్థను బషీర్ జెబ్ నడిపిస్తున్నారు. ఇది బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ కథాకమామిషు.

# 2019-2022 ఏడాదిల బడ్జెట్ ఎస్టిమేట్స్‌పై అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ సమీక్ష

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ అంచనాల కమిటీ అధ్యక్షులు మండపేట ఎంఎల్ఏ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన గల ఎస్టిమేట్స్ కమిటీ మంగళవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలోని కమిటీ హాల్లో సమావేశమై 2019 నుండి 2022 వరకూ మూడేళ్ళ కాలంలో సాంఘిక,గిరిజన,మైనార్టీ సంక్షేమ శాఖలతోపాటు పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించిన బడ్జెట్ అంచనాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించింది. తొలిరోజైన మంగళవారం ఉ.11గం.లకు సాంఘిక సంక్షేమశాఖ,మధ్యాహ్నం 2గం.లకు గిరిజన సంక్షేమశాఖ,3.30.గం.లకు మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖలకు 2019-20,2020-21,2021-22 ఆర్థిక సంవత్సరాల్లో ఆయా శాఖలకు సంబంధించిన బడ్జెట్ అంచనాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది.అలాగే 14వ తేది బుధవారం ఉ.11గం.లకు అసెంబ్లీ కమిటీ హాల్లో పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 2019-22 మూడేళ్ళ కాలంలో బడ్జెట్ అంచనాలపై అసెంబ్లీ అంచనాల కమిటీ అధ్యక్షులు వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన గల కమిటీ సమీక్ష నిర్వహించనుంది.ఈసమావేశంలో రాష్ట్ర అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు అఖిలప్రియ,డా.పార్ధసారధి, మద్దిపాటి వెంకటరాజు,నిమ్మక జయకృష్ణ,అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ్ కుమార్,సాంఘిక, గిరిజన,మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కార్యకర్తల కష్టాల్లో

## చంద్రబాబు, లోకేశ్ అండగా నిలుస్తున్నారు

**టీడీపీ రాజకీయ పార్టీ కాదు..ఓ ఆత్మీయ కుటుంబం**

**మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**




ఒంగోలు (ప్రశ్న న్యూస్) రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి కార్యకర్తల భీమా రూ. 5 లక్షలు అందజేసిన మంత్రి డోలా ప్రకాశం తూర్పు నాయుడుపాలెం కార్యకర్తల కష్టాల్లో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి లోకేశ్ అండగా నిలుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కొండపి నియోజకవర్గం కామేపల్లి అగ్రహారానికి చెందిన టిడిపి కార్యకర్త తానికొండ వెంకటరావు కుటుంబ సభ్యులకు తూర్పునాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి రూ.5 లక్షల కార్యకర్తల భీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.కార్యకర్తల కష్టాల్లో చంద్రబాబు,లోకేశ్ అండగా నిలుస్తున్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం.ఈ సంక్షేమ నిధి ద్వారా కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు వారి పిల్లలకు విద్యను అందిస్తున్నాం. పార్టీ కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పనిచేసే కార్యకర్తలు టీడీపీ సొంతం. టీడీపీ రాజకీయ పార్టీ కాదు..ఓ ఆత్మీయ కుటుంబం.పార్టీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా 70 లక్షల మంది కార్యకర్తలు అండగా ఉంటారు. కార్యకర్తలకు మంచి చేసే విషయంలో చంద్రబాబు, లోకేశ్ ఎప్పుడూ ముందే ఉంటారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సందర్భంగా తమ కుటుంబానికి అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి టీడీపీ కార్యకర్త వెంకట్రావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజన్న ఆలయం మూసివేతపై ప్రచారాలు అవాస్తవం

**- ఆలయ అభివృద్ధి పై స్పష్టతనిచ్చిన ఆలయ అధికారులు...! అర్చక బృందం...!!**

వేములవాడ,(ప్రశ్న న్యూస్) దక్షిణ కాశీగా ప్రఖ్యాతి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తీర్ణంపై వస్తున్న అపోహలకు తెరదించాలని ఆలయ అధికారులు,అర్చక బృందం స్పష్టం చేశారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న విస్తీర్ణంలో భక్తులకు పూర్తి సౌకర్యాలు కల్పించడం కష్టమవుతోందని, భక్తుల రద్దీకి తగిన విధంగా ఆలయ విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దీనికై ప్రభుత్వం ఆధ్వర్యంలో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ, “జూన్ 15 నుంచి ఆలయం మూసివేస్తున్నట్టు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం. భీమేశ్వర ఆలయంలో సౌకర్యాలు పూర్తికాగా, ప్రధాన ఆలయ విస్తీర్ణ ప్రక్రియకు దారితీస్తుంది.ఆలయాన్ని ఎప్పటికీ మూసివేయబోము,” అని స్పష్టం చేశారు. విస్తీర్ణ ప్రక్రియ శ్రీ శృంగేరి పీఠాధిపతుల అనుమతి, దేవాదాయ శాఖ సలహాల మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.76 కోట్లతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనుల్లో భక్తుల విరాళాలు వినియోగించబోవడం లేదని, అన్నదాన సత్ర నిర్మాణానికి మాత్రమే రూ.36 కోట్లు ఖర్చవుతాయని వెల్లడించారు. ఈ సమావేశంలో ఆలయ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, ఇంజనీర్ రాజేష్,



# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు**

మహబూబాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పేదల ప్రభుత్వంరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఈనెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు.గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీనరసింహాపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు.గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, వైరా ఎమ్మెల్యే రామ్ దాస్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, సూపర్డెంట్ ఇంజనీర్ నరేష్, మూల మధుకర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల జిల్లా అధికారులు



# చిత్తూరు నడివీధి గంగమ్మ అమ్మ వారిని దర్శించుకున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి



చిత్తూరు(ప్రశ్న న్యూస్) ఘనంగా వైభవంగా నిర్వహించే నడివీధి గంగమ్మ అమ్మ వారిని దర్శించుకున్న జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి. చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా గిరింపేట లో గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎంతో వైభవంగా నిర్వహించే నడివీధి గంగమ్మ జాతర లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. నడివీధి గంగమ్మ ఆలయ ధర్మకర్త మాజీ ఎమ్మెల్యే సీకే బాబు అమ్మవారి ప్రసాదములు మంత్రి కి అందజేశారు. అనంతరం మురుకంబట్టు, దొడ్డిపల్లి లలో ప్రతిష్టించిన అమ్మవార్లను మంత్రి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ,, ఎమ్మెల్యే కు మేయర్,చుడా చైర్మన్,మాజీ ఎమ్మెల్సీ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మంత్రి తో పాటు నగర మేయర్ ఆముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత,డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ,ఎం ఎల్ ఎ దొరబాబు,పి.ఎస్.మనోహర్, నాయకులు చల్లా బాబు తదితరులు పాల్గొన్నారు .

# నూతన దంపతులకు పెళ్లి కానుక అందించిన :ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు (ప్రశ్న న్యూస్) పవిత్ర వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరుకు చెందిన జీవి. పట్టాభి రామారావు నర్మదా దంపతుల కుమారుడు ప్రణయ్, విజయవాడ రురల్, రాయనపాడుకు చెందిన కే శ్రీనివాసరావు శిరీష దంపతుల కుమార్తె నర్మదకు వివాహం 11న విజయవాడలో కన్నుల పండుగగా జరిగింది. ఆదివారం ఏలూరు మినీ బైపాస్ లోని క్రాంతి కల్యాణ మండపంలో జరిగిన రిసెప్షన్ కు ఆహ్వానితుల పిలుపు మేరకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయం ప్రతినిధులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, “మహేష్ అన్న పెళ్లి కానుక” అందజేశారు.

# పెద్దాపురం నియోజకవర్గంలో రూ.13 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్క్

**మంత్రులు సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే చిన్నరాజప్ప,**



పెద్దాపురం(ప్రశ్న న్యూస్) అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పెద్దాపురం ఏడీబీ రోడ్డు వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో రూ.13 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్క్ కు రాష్ట్ర రెవెన్యూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా శంఖుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు భవిష్యత్తు తరాల కోసం ఆలోచించే నాయకుడన్నారు. ఉపాధి కల్పన తోపాటు ఆర్థికంగా రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా నిలిపేందుకు ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చారని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్తను తయారుచేయడం కోసమే ప్రతి నియోజకవర్గంలోనూ ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో ప్రతి ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి అని చంద్రాబాబు పిలుపునిస్తే చాలా మంది ఎగతాళి చేశారని కానీ ఆ ఫలితాలను మనం గత 20 ఏళ్లలో చూశామన్నారు. విజన్-2047 ద్వారా స్వర్ణాంధ్ర సాధించాలంటే పారిశ్రామిక రంగంలోనూ ప్రగతి చాలా అవసరం మని, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు కారణంగా ఉపాధి కల్పన జరగడమే కాకుండా ఆర్థికంగానూ రాష్ట్రం పరిపుష్టం అవుతుందన్నారు. పారిశ్రామిక వేత్తలుగా మారే యువతను ప్రోత్సహించేందుకు పెట్టుబడినిధిలో, విద్యుత్ బిల్లుల్లో తోపాటు అనేక అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలు అందిస్తోందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజా పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం.రమణారెడ్డి, డీఎల్డీవో కెఎన్వీ.ప్రసాద్ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నదానం పథకానికి విరాళం

**శ్రీశైలం** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1, 16,000/- లను సందీప్ శర్మ, న్యూఢిల్లీ వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు జి. రవికి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# నూతన కార్యాలయాలను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్



సామర్లకోట(ప్రశ్న న్యూస్) పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట మున్సిపాలిటీ బలుసులపేటలో నూతనంగా నిర్మించిన మండల తహసీల్దార్ కార్యాలయం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సీడీపీవో కార్యాలయ నూతన భవనాలను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నామన్నారు. ఆర్థికంగా భారంగా ఉన్న రానున్న రోజుల్లో సూపర్ సిక్స్ లోని పథకాలను వరుసగా అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను వచ్చేనెల్లోనే అమలుచేస్తాం అన్నారు. గత ప్రభుత్వంలో అంతా దోచుకోవడం, దాచుకోవడమే జరిగిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. ప్రజల భూములను హరించేందుకు ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని తీసుకొచ్చారని అధికారం చేపట్టిన తొలి రోజే ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేస్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకం చేశారని ఆయన తెలిపారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన రీ సర్వేను గత వైసీపీ నాయకులు స్వప్రయోజనాల కోసం తప్పుల తడకగా మార్చారని ఎద్దేవా చేశారన్నారు. వందల కోట్ల రూపాయలు ఖర్చుచేసి సర్వే రాళ్లపై, పాస్ పస్తకాలపై జగన్ బొమ్మ వేశుకున్నారన్నారు.పేదల నోటి దగ్గర అన్నాన్ని లాగేసుకునేలా ఎన్టీయార్ క్యాంటీన్లను మూసేశారని మంత్రి గుర్తు చేశారు. అన్ని గుర్తుపెట్టుకునే సైకో పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అకాంక్షలకు అనుగుణంగా పని చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కరీంనగర్** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టినభూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ మండలం సైదాపూర్ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామపంచాయతీ భవనంలో, బొమ్మకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు.

## నరసరావుపేట రెవెన్యూ డివిజన్ అధికారులు తో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే సమావేశం



**పల్నాడు (ప్రశ్న న్యూస్)** జిల్లాలో కలెక్టరేట్ లో నరసరావు పేట రెవెన్యూ డివిజన్ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే నిర్వహించారు. ఈ సమావేశంలో రీ - సర్వే, సివిల్ సప్లయస్,ఇమామ్ భూములు,వెబ్ ల్యాండ్ కరెక్షన్ లు,22- డీలేషన్స్, జి.ఓ,ఎం.ఎస్.30, నీటి తీరువా పన్ను వసూలు, రెవెన్యూ సమస్యలు పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అన్ని మండలాల రెవెన్యూ సమస్యలపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు,పై అధికారుల దృష్టికి తీసుకు వచ్చి,ప్రజా సమస్యల ను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ మురళి, ఎడి సర్వేయర్, డీఎస్ఓ, నరసరావుపేట ఆర్డివో, నరసరావుపేట రెవెన్యూ డివిజన్ లో తహాశీల్దార్లు,ఎం.ఎస్.ఎస్ లు,డిప్యూటీ తహాశీల్దారు లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నాయకత్వం ఎదుగుదలను ఓర్వలేని కుట్రలు

**- బీజేపీ,బీఆర్ఎస్ నాటకాలను ప్రజలు గమనించాలి**

**- వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు : శ్రీనివాస్ గౌడ్ పిలుపు**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు నేటి బుధవారం ఇచ్చిన బంద్ కు వ్యాపారులు సహకరించకూడదని వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని మెయిన్ రోడ్డు పక్కన ఉన్న ప్రతీ షాపు వద్దకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. బంద్ ప్రభావితం కాకుండా యధావిధిగా



షాపులు తెరిచి ఉండాలని వ్యాపారులకు సూచించారు.వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తే ఓర్వలేని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు అనవసరంగా నాటకాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. ఆలయ విస్తరణ పనులకు వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శీనన్న కృషి చేస్తుండగా, బీసీ వర్గానికి పేరు వస్తుందనే అసూయతో బంద్ కు పిలుపు నిస్తున్నారని పేర్కొన్నారు. “ప్రజలు, మేధావులు ఇది గమనించి బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు తగిన బుద్ధి చెప్పాలి,” అని ఆయన అన్నారు. రాజన్న ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని, ఎన్ని కుట్రలు వచ్చినా వెనకాడబోమని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

### వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న

## విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**వీరులపాడు (ప్రశ్న న్యూస్)** జుజ్జూరు గ్రామం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వర్, వడ్డే ఓబన్న విగ్రహ దాత తమ్మిశెట్టి రాంబాబు, వడ్డెర సంఘ నాయకులు కూటమి నేతలతో కలసి వడ్డే ఓబన్న నూతన విగ్రహావిష్కరణ బిసి సభా వేదికను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య .తెల్ల దొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన దిశాలి వడ్డే ఓబన్న ని.రేనాటి గడ్డపైన అలనాడు బ్రిటిష్ వారి పైన వీరోచిత పోరాటం చేసి నాటి బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన గొప్ప యోధుడు, తెలుగు ప్రజల గుండెల్లో కొలువై ఉన్న ఆంగ్లేయుల పాలిట సింహ స్వప్నం ఓబన్న.ముఖ్యంగా అధిక పన్నుల వసూళ్లకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం పోరాడిన పోరాట దిగ్గజం వడ్డే ఓబన్నని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు. ఎన్నికల ముందు బీసీ కాలనీ నందు చర్చలు జరపడానికి పెద్దలందరూ చర్చించుకోవడానికి ఆనాడు సభ వేదిక లేదని కోరగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగిన పది మాసాల కాలంలోనే బీసీ కాలనీ నందు సభా వేదికను నిర్మాణం చేసి ఈరోజు మీ అందరితో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తంగిరాల సౌమ్య తెలియజేశారు.

### కాలేశ్వరం దేవస్థానం చైర్మన్గాగా అవధాన్ల మోహన్ శర్మ.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాలేశ్వరం దేవస్థానంకు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, ఆధ్యాత్మికంగా అనుభవం కలిగిన వ్యక్తి మాజీ అదే కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ ఆయన వ్యక్తికి మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో మరల ఒకసారి మోహన్ శర్మ అనే కాలేశ్వరం దేవస్థాన చైర్మన్గా నియామకం చేయడం పట్ల ఆయన ప్రియ శిష్యులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలు ఆయన అభిమాను హర్షం వ్యక్తం చేస్తున్నారు

## రక్తదానం మానవత్వానికి మరో రూపం

**- రక్తదానంపై యువతలో చైతన్యం రావాలి**

**- రక్తదానంపై సమాజంలో ఉన్న అపోహలను తొలగిద్దాం**

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** రక్తదానం మానవత్వానికి మరో రూపమని ప్రాణాపాయి స్థితిలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించడం ప్రాణాలను కాపాడడం మరో జన్మనివ్వడమేనని, రక్తదానం చేయడంవల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని సమాజంలో ఉన్న అపోహలను తొలగించి రక్తదానానికి ముందుకు వచ్చేలా యువతను ప్రొత్సహించడం అభినందనీయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. స్థానిక సూర్యరావు పేట నక్కలరోడ్డులోని శ్రీధర్ కోచింగ్ సెంటర్ నందు నిర్వహించిన మోగా రక్తదానం శిభిరాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రక్తదానం చేయడం మానవత్వానికి మరో రూపంగా భావించాలన్నారు. ప్రాణాపాయి స్థితిలో ఉన్నప్పుడు సకాలంలో రక్తం లభించకపోవడం వలన ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. కార్ల్ ల్యాండ్ స్టీనర్ అనే ఒక మానవతావాది రక్తంలో ఉండే గ్రూపులను వర్గీకరించి ఉండకపోతే ప్రపంచంలో ఇప్పటికీ రక్తమార్పిడి కారణంగా మరణాలు సంభవించేవన్నారు. రాష్ట్రంలో అనేక మంది రక్త హీనతతో భాదపడుతున్నారని సుమారు 6 వేల మందికి పైగా తలసీమియా వ్యాధికి గురి కావడం జరిగిందని వీరి ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం రక్త మార్పిండి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం అనేది ప్రాణదానం లాంటిద అన్నారు. ప్రమాదానికి గురి అయినప్పుడు, అత్యవసర శస్త్ర చికిత్సల సమయంలో రక్త అవసరం వుంటుందన్నారు. రక్తాన్ని దానం మాత్రమే చేయవచ్చునని ఉత్పత్తి చేయలేమన్నారు. రక్త అవసరమయ్యే జీవితాలకు రక్తదాతలే ప్రాణదాతలన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు రక్తదానం చేయవచ్చునని, జీవిత కాలంలో ఒక వ్యక్తి దాదాపు 168 సార్లు రక్తాన్ని దానం చేయవచ్చునన్నారు. రక్తదానంతో నీరసించి పోతామనే అపోహను తొలగించి రక్తదానం చేసిన ప్రతీ సారి ఆరోగ్యవంతమైన కొత్త రక్తాన్ని పొందగలుగుతామనే విషయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి రక్తదానం వైపు మొగ్గు చూపేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు కొమ్మూరి శ్రీధర్, సీతారామిరెడ్డి, డా. మధన్ మోహన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి స్కీమ్‌లపై సమీక్ష: ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి




విజయవాడ (ప్రశ్న న్యూస్) సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి జిల్లా మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ అమలుచేస్తున్న మిషన్ వాత్సల్య మిషన్ శక్తి స్కీమ్ లపై సమీక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పద్మావతి మాట్లాడుతూ బాలల పరిరక్షణ కార్యక్రమలలో బాలల సంరక్షణ కేంద్రాలు అలసత్యం వహిస్తే సహించేదిలేదు అన్నారు. పిల్లలు దత్తత లీగల్ గా జరగాలి. బాల్య వివాహాలు నిషేదించటంలో సంబంధిత అధికారులను భాగ్యస్వాములను చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించలని సూచించారు. లైంగిక బాధితులకు పరిహారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ఎయిడ్స్ వ్యాధిగ్రాస్తుల పిల్లలకు మిషన్ వాత్సల్య గైడెన్స్ ఆధారంగా ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు. లైసెన్స్ అర్హత కలిగిన బాలల సంరక్షణ కేంద్రాలు మాత్రమే నడపాలని డీపీవో ను ఆదేశించారు. రిజిస్టర్లు, డాకుమెంటేషన్, రికార్డులు భద్రపర్చుకోవాలని సూచించారు. వన్ స్టాప్ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బాలల సంరక్షణ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఐ సి పి, ఎస్ ఐ ఆర్, కేస్ స్టడీ రిపోర్టులు చేయాలని డీసీపీయు సిబ్బందిని ఆదేశించారు. రిస్క్యూ చేసిన బాలలకు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆర్డలు తప్పనిసరిగా ఉండాలిని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీ రాజేశ్వరరావు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేశారు.ఈ కార్యక్రమం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ సువార్త, రవి భార్గవ్,డీపీఓ జ్యోతి, సీడీపీఓ లు మంగమ్మ, జోష్న, పుష్పలత, సత్యవతి, కృష్ణ కుమారి, లక్ష్మి భార్గవి, డీసీపీయు, ఓ ఎస్ సి, రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్, శిశు గృహ, బాల సదన్, బాలల సంరక్షణ కేంద్రాల సిబ్బంది తదితరుల హాజరయ్యారు.

## 15 వ తేది లోగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించాలి. కలెక్టర్

**- పరిశీలించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత బ్యాంకులకు తదుపరి చర్య నిమిత్తం పంపాలి**

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాజీవ్ యువ వికాసం పథకం కింద నమోదైన దరఖాస్తులనుఈ నెల 15 లోగా పూర్తిస్థాయిలో పరిశీలించి సంబంధిత బ్యాంకులకు త్వరితగతిన పంపాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాజీవ్ వివా వికాసం పథకంపై సంబంధిత మండల కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ అధికారులు, ఎల్ డి యం, జిహెచ్ఎంసి అధికారులతో కలెక్టరేట్ నుండి కార్పొరేషన్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద నమోదైన అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలన ఈనెల 15లోగా బ్యాంకులకు పంపాలని ఆదేశించారు.రాజీవ్ యువ వికాసం క్రింద ఆన్లైన్లో నమోదు చేసుకొని సంబంధిత పత్రాలను నేటికీ సమర్పించని లబ్ధిదారులు తమ తమ వార్డు ఆఫీసులలో సత్వరమే సమర్పించాలని సూచించారు. రాజు యువ వికాసం కిందనమోదు కాబడిన దరఖాస్తుల సంఖ్య1,28,763 ఇందులో నేటి వరకు 1,11,536దరఖాస్తులను మండల స్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 40,994 దరఖాస్తుల వివరాలను సంబంధిత బ్యాంకులకు పరిశీలన నిమిత్తమై పంపడం జరిగిందని తెలిపారు.ఈ టెలి కాన్ఫరెన్స్లో జిహెచ్ఎంసి యుడి అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి, ఎల్డిఎం సుబ్రహ్మణ్యం, ఈ డి ఎస్ సి కార్పొరేషన్, డిబిసిడిఓ ఆశన్న, ఆర్ డి ఓ. రామకృష్ణ అన్ని మండలాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు

### విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను

## సక్రమంగా అమలు చేయాలి

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**అదిలాబాద్** మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.సమాజంలో పోలీసు వ్యవస్థ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలా విధులను నిర్వర్తించాలిపోలీస్ స్టేషన్ రికార్డులను, సిబ్బంది పనితీరు పరిశీలన. సిబ్బంది ప్రతి ఒక్కరు కష్టపడుతూనిజాయితీతో విధులను నిర్వర్తించాలి అని సూచన.నేరేడిగొండ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా వ్యాప్తంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం నేరడిగొండ పోలీస్ స్టేషన్ సందర్శించి సిబ్బంది చేస్తున్న విధులపై పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్న కేసుల వివరాలను, కేసుల పరిశోధనపై చేసిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పోలీసు కు కేటాయించిన గ్రామాన్ని సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని ఆసాంఘిక కార్యకలాపాలు గంజాయి, గుడుంబా, మట్కా, నిర్వహించకుండా చూడాలన్నారు. ఎలాంటి సమాచారమైనా నేరుగా సంబంధిత పోలీసు అధికారులకు అందించాలని తెలిపారు. సమాజంలో పోలీసు వ్యవస్థకు ఉన్నత స్థానాన్ని కల్పించే విధంగా విధులను నిర్వర్తిస్తూ ఆదిలాబాద్ జిల్లా పోలీసు కీర్తిని పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఉండే ప్రతి ఒక్క సిబ్బందికి సమానమైన విధులను కేటాయించేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదు వచ్చిన వెంటనే గ్రామానికి కేటాయించిన పోలీసు అధికారిని విచారణ నిమిత్తం కేటాయించి బాధితులకు సరైన సమయంలో న్యాయం చేకూర్చే విధంగా చూడాలన్నారు. పిటిషన్ మేనేజ్మెంట్ పై సిబ్బంది ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్లూ కోర్ట్, డైల్ 100 విధులను ప్రతివారం పర్యవేక్షిస్తూ మండల పరిధిలో ఎలాంటి మైనర్ డ్రైవింగ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. మండలంలో ముఖ్యంగా గంజాయి లేకుండా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది సమాజ శ్రేయస్సుకై కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రాత్రిపూట గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఫింగర్ ప్రింట్ పరికరాన్ని ఉపయోగించి అనుమానితుల్ని, నేరస్థులను వేలిముద్రలను సేకరించి పరిశీలించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు సి ఈ ఐ ఆర్ ద్వారా ఫిర్యాదులను నమోదు చేస్తూ బాధితులకు భరోసాని అందించాలని తెలిపారు. ప్రతి ఒక్క సిబ్బంది కష్టపడుతూ నిజాయితీతో విధులను నిర్వర్తించాలని సూచించారు. సిబ్బంది కి ఎలాంటి సమస్యలున్న తెలియజేయాలన్నారు. నూతన సిబ్బంది సీనియర్ల వద్ద పోలీస్ స్టేషన్లో ఉండే విధులను రికార్డుల నిర్వహణను నేర్చుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్ సింగ్, ఇచ్చోడ సిఐ ఈ భీమేష్, నేరడిగొండ ఎస్సై ఎల్. శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "డుంబ్రిగుడ లైబ్రరీ"లో కబడ్డీ పోటీలు

**డుంబ్రిగుడ** "డుంబ్రిగుడ లైబ్రరీ"లో కబడ్డీ పోటీలు డుంబ్రిగుడ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం ఇక్కడి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి శెట్టి సునీత చిన్నారులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 18 మంది చిన్నారులు పాల్గొన్నారు.విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ముందంజ లో ఉండాలని ఆమె చెప్పారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముగింపు రోజున బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది కమ్మిడి సుబ్బారావు పాల్గొన్నారు.డుంబ్రిగుడ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం ఇక్కడి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి శెట్టి సునీత చిన్నారులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 18 మంది చిన్నారులు పాల్గొన్నారు.విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ముందంజ లో ఉండాలని ఆమె చెప్పారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముగింపు రోజున బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది కమ్మిడి సుబ్బారావు పాల్గొన్నారు.

## ఫీల్డ్ చైర్మన్‌గా వాసాల జీవరత్నం



**కమాన్ పూర్** ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా గోదావరిఖని ఫీల్డ్ చైర్మన్ గా పాస్టర్ వాసాల జీవరత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ ప్రకటించారు. మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని కల్వరి చర్చిలో జరిగిన ఫీల్డ్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఇరుగురాల జీవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దున్నపోతుల యోబు, సహాయ కార్యదర్శిగా పాస్టర్ పోతరాజు సొలోమోన్, కోశాధికారిగా వేల్పుల ఫీలిప్పు, కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ బడికెల సాత్విక్, ఉప్పులేటి నెల్సన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఇండియా మిషన్ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఐఎంఐ మెయిన్ కమిటీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కమాన్ పూర్ కల్వరి చర్చి పాస్టర్ వడ్డేపల్లి స్వామి దాస్, పాస్టర్లు శ్రీనివాస్ ఐజక్, విక్టర్, దయాకర్ లతోపాటు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు

## పుష్కరాల్లో ఎన్ డీ ఆర్ ఎఫ్ సేవలు

**జయశంకర్ భూపాలపల్లి** సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగించనున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్ తెలిపారు.మంగళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు నది త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత మరియు అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్డిఆర్ ఎఫ్ ఒక టీము 34 మంది, ఎస్డీ ఆర్ ఎఫ్ రెండు టీములు 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24చీ7 విధులు నిర్వహిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలు అందించేందుకు జాతీయ విపత్తుల స్పందనా దళం ఎన్ డీ ఆర్ ఎఫ్ మరియు రాష్ట్ర విపత్తుల స్పందనా దళం ఎస్ డీ ఆర్ ఎఫ్ బలగాలను వివిధ ఘాట్ల వద్ద సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. రెండు టీములు ఘాట్స్ వద్ద ఒక టీము దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు భద్రతా నిబంధనలను పాటిస్తూ, అధికారుల సూచనల ప్రకారం పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. భక్తులు ప్రమాద హెచ్చరికల సూచికలు దాటి నదిలోకి వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పుష్కరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని ఎప్పటికపుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, నది, దేవాలయ పరిసరాలు మొత్తం జల్లెడ పట్టి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు తొలగింపు పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులు ద్వారా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పారిశుద్ధ్య. కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, జిల్లా అగ్నిమాపక అధికారి కెవి సతీశ్ కుమార్, తెలంగాణ రీజన్ ఎన్డి ఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్,కాటారం డిఎస్పీ రామిరెడ్డి, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాటారం మండలంలో పర్యటించిన
# పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.



మంథని ( ప్రశ్న న్యూస్) కాటారం మండలంలో పర్యటించిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఇటీవల ఇసుక లారీల వల్ల రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన, మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన ఎంపీధన్వాడ గ్రామానికి చెందిన తుల్సేగారి రాజలింగు ఇటీవల ఇసుక లారీ ఢీ కోని మృతి చెందిన తుల్సేగారి రాజలింగు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.కాటారం లో గత మూడు నెలల క్రితం ఇసుక లారీ ఢీ కోని రెండు కాళ్ళు కోల్పోయిన తోట రవి ని పరామర్శించి,వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఇసుక దందా వల్ల అమాయకుల ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి ఈ ఘటనలు పరిస్థితులను వెంటనే మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.నా ఎంపీ లాడ్స్ నుంచి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తా.గత పది ఏండ్లు గా ఇసుక దందాలు నడిపించడం ఫ్యాషన్ అయిపోయిందిఇసుక దందా ను కట్టడి చేసి.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా రవాణా శాఖ చర్యలు తీసుకోవాలి. ఎంపీ వంశీకృష్ణ వెంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు డెస్క్ వెరిఫికేషన్ వేగంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) రాజీవ్ యువ వికాసం పథకం కు సంబందించిన లబ్ధిదారుల డెస్క్ వెరిఫికేషన్ , ఇందిరమ్మ ఇండ్ల మంజూరి , గ్రామాలలో తాగునీటి ఎద్దడి పై నివారణ ప్రక్రియ మీద, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, ఎంపీడీవోలతో కలిసి జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం సంబంధించి బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్,ఎస్సి కార్పొరేషన్ ఈ డి అధికారులతో డెస్క్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు యూనిట్ ల వారీగా ఉన్న లక్ష్యం కి సంబందించి వచ్చిన దరఖాస్తు లలో.ఎంత మందివి డెస్క్ వెరిఫికేషన్ చెక్ చేసారు.

ఇంకా ఎంత మందివి చేయాలి.డెస్క్ వెరిఫికేషన్ పూర్తి అయిన దరఖాస్తు లలో ఎంత మందిని అర్హులుగా గుర్తించ్చారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు ఇందిరమ్మ ఇండ్లను త్వరలో అర్హత గల లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని గ్రౌండింగ్ విషయంలో చర్యలు చేపట్టాలన్నారు జిల్లాలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకోవాలని త్రాగునీటిపై క్షేత్రస్థాయిలో సమస్యలు ఉత్పన్నమైన పక్షంలో నివృత్తికి చేస్తూ గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు సమృద్ధిగా అందజేయాలని సూచించారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం గా పూర్తి చేసి. అర్హులకి సంక్షేమ ఫలాలను అందించాలన్నారు.

# వైభవంగా రేణుకా ఎల్లమ్మకు బోనాలు

### అమ్మ వారి ఆశీస్సులు అందరికి కలిగి ఉండాలి

### పి సీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొల్చారం ఆదిశక్తి పరాశక్తి అమ్మ రేణుకా మాతకు అంగరంగ వైభవంగా బోనాలను ఊరేగించారు. ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం రేణుక మాతకు పసుపు కుంకుమ లతో అందంగా అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలను ధరించిన మహిళలు నెత్తిన పెట్టుకుని ప్రధాన విధుల గుండా ఊరేగించారు.కళ్యాణ మహెరీత్సవంలో నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి పిసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ లు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి పిసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ముందుగా ఉదయం కుమ్మరి వారి నుండి ఏడంత్రాల బోనం, ఎర్కల వారినుండి ఎరుకల బుట్టి ని ఎదుర్కొచ్చారు.అనంతరం గౌడ సంఘం సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం కొల్చారం గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణం, బోనాల నిర్వహణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న గౌడ సంఘ సభ్యులను అయన అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలతో పాటు తదితర గ్రామాలనుండి విచ్చేసిన పెద్దలకు గౌడ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ఉత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి గౌడ్,మాజీ ఎంపిటిసి సభ్యులు అరుణ కృష్ణ గౌడ్, రామకృష్ణగౌడ్,శివ కుమార్ గౌడ్ , రామ గౌడ్, వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కిరణ్ గౌడ్,వెంకట్ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్,రామా గౌడ్, పాపా గౌడ్,లక్ష్మణ్ గౌడ్, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాద గౌడ్,గణేష్ గౌడ్, నారగౌడ్,శేఖర్ గౌడ్, అరుణ్ కుమార్ గౌడ్, ప్రతాప్ కుమార్ గౌడ్,క్రాంతి గౌడ్, దిక్షిత్ గౌడ్, సజయ్ గౌడ్, గ్రామపెద్దలుజూలకంటి సంగమేశ్వర్,ప్రభాకర్,దేవన గారి శేఖర్,సొసైటీ చైర్మన్ మనోహర్, మాజీ ఉప సర్పంచ్ లు చిన్న రాములు, వై కృష్ణ తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో
# పకడ్బందీ చర్యలు చేపట్టండి : అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



గద్వాల(ప్రశ్న న్యూస్)మండలం కొత్తపల్లి, రేకులపల్లి గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత మిల్లులకు తరలించడంతో పాటు తక్షణమే మిల్లుల వద్ద అన్ లోడింగ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతులను పలుకరించి, ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సహకరిస్తున్నారా, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలతో కూడిన వాహనాలు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుని నిలువ చేసుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను గుర్తించాలని, హమాలీలు, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికాకూడదని, నిర్ణీత గడువు లోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. సేకరించిన ధాన్యంను మిల్లుల వద్ద అన్ లోడింగ్ లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, డిప్యూటీ తహశీల్దార్ అజిత్ కుమార్, ఆర్ ఐ రామకృష్ణ, ఏ ఈ ఓ హరీష్ డిపిఎం రామ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసి జిల్లాలోని పలు అంశాలపై చర్చించిన ప్రభుత్వ విప్ ఆది




వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మంగళవారం హైదారాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. ఆలయ అభివృద్ధికై ఇటీవల శృంగేరి పీఠం వెళ్లి అనుమతులు తీసుకొని రావడం జరిగిందని,త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి కానున్నట్లు ఆది తెలిపారు.అలాగే జరుగుతున్న పరిణామాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాల్సిందిగా ఆది శ్రీనివాస్ కు సూచించారు.

### 20 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.యం.సంజయ్ కుమార్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



జగిత్యాల( ప్రశ్న న్యూస్) జిల్లా, జగిత్యాల రూరల్ మండలం ,జాబితాపూర్ గ్రామంలో గిడ్డంగుల సంస్థ అధ్వర్యంలో 20 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.యం .సంజయ్ కుమార్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో గోడౌన్ నిర్మాణం చేస్తున్నామన్నారు.గోడౌన్ నిర్మాణంలో నాణ్యత పంటించాలని సూచించారు.. రాష్ట్రంలో రైతాంగానికి అవసరమైన గిడ్డంగులను సమకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.. వీలైనంత తోందరగా గోడౌన్ పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకోస్తామని తెలిపారు.

# ల్యాండ్ రికార్డ్ డిజిటలైజేషన్ పై రెండు రోజుల వర్క్ షాప్ : ఎంపీ పెమ్మసాని



గుంటూరు(ప్రశ్న న్యూస్) జాతీయ స్థాయిలో జరుగుతున్న కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ వర్క్ షాప్ ఈసారి గుంటూరు కేంద్రంగా జరగబోతుంది. గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రయత్నం కారణంగా ఈ వర్క్ షాప్ రెండు రోజులు పాటు గుంటూరులో జరగబోతుంది. వివరాల్లోకి వెళితే దేశంలోని ప్రతీ పౌరుడికి ఆధునిక సాంకేతికతతో కూడిన భూ రికార్డులను అందించడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుంది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ ఆధునీకీకరణ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ఉద్దేశించి కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ రెండు రోజుల వర్క్ షాప్ ను ప్రజల ముందుకు తీసుకురానుంది. కాగా గ్రామీణ అభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి తీసుకున్న ప్రత్యేక చొరవతో గుంటూరులో చేపడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాగా గుంటూరులోని స్థానిక ఐటిసి వెల్కమ్ హొటల్లో మే నెల 15, 16వ తేదీల్లో ఈ వర్క్ షాప్ ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ , ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ , ఏపీ రెవెన్యూ ప్రత్యేక ప్రధాన సెక్రటరీ జయలక్ష్మి , కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రటరీ మనోజ్ జోషి అలాగే వివిధ రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఇతర అదనపు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

# చెరువుల సంరక్షణకు అధిక ప్రాధాన్యత

### ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జిల్లా కలెక్టర్.



చిత్తూరు (ప్రశ్న న్యూస్) గుడిపాల మండలంలో చెరువులు పరిశీలించిన కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ భూగర్భ జలాల పెంపు, సాగునీటి అవసరాల కోసం చెరువులను సంరక్షించాలని, రానున్న వర్షాకాలం కంటే ముందు చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్, ఎమ్మెల్యే గుడిపాల మండలం రామిరెడ్డి చెరువు, రెడ్డమ్మ చెరువు, నారాయణరెడ్డి చెరువు, బంగారప్ప చెరువులను పరిశీలించారు. ఆయకట్టుదారులు, రైతులు, అధికారులతో మాట్లాడారు. చెరువుల్లో పూడిక పేరుకపోవడం, ఆక్రమణలు జరగడంతో నీటి సామర్థ్యం తగ్గిపోయిందని ఆయకట్టుదారులు ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ చెరువుల ఆక్రమణలపై సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయం లో చెరువులో పూర్తిస్థాయిలో పూడిక తొలగించేందుకు సత్వరం అంచనాల రూపొందించి, తీర్మానం చేయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఒక్కొక్క చెరువులో రూ.40 లక్షలతో పనులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బంగారప్ప చెరువు కట్ట పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం కారణంగా చెరువులో పేరుకుపోయిన మట్టిపై ఎమ్మెల్యే, స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సత్వరం స్పందించి మట్టిని తొలగించాల్సిందిగా నేషనల్ హైవే పీడీని ఆదేశించారు. చెరువు నుంచి ఇంకో చెరువుకు వచ్చే సప్లై ఛానల్ ను సర్వే చేసి పూర్తిస్థాయిలో నీటి ప్రవాహానికి వీలుగా సిద్ధం చేయాలన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ వర్షాలు ప్రారంభం కంటే ముందుగానే చెరువుల్లో పూడికతీత పనులు పూర్తి చేసేలా అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వరరాజు, ఈఈ మురళీ కుమార్, ఎంపీడీఓ శిరీష, తహశీల్దార్ జయంతి, ఏఈ సయ్యద్ పీరా, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉమ్మడి చిత్తూరు జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశం

### ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు పి హెచ్ సి లలో డాక్టర్స్ అందుబాటు లో ఉండండి: జెడ్ పి చైర్మన్



చిత్తూరు (ప్రశ్న న్యూస్) ప్రజలకు సకాలం లో వైద్య సేవలు అందించేందుకు పి హెచ్ సి లలో డాక్టర్స్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలనిజెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి ఛైర్మన్ అధ్యక్షతన 1 నుండి 7 (ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి,వ్యవసాయం విద్యా వైద్యం మహిళా సంక్షేమం,సాంఘిక సంక్షేమం, ఆర్థిక పనుల స్థాయి సంఘాలు సంబంధించిన సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశం లో జెడ్ పి సి ఈ ఓ రవి కుమార్ నాయుడు, డిప్యూటీ సి ఈ ఓ జుబేదా బేగం, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నదని ప్రజలకు సత్వరమే వైద్య సేవలు అందించేందుకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉండడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని ఈ దిశగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పనిచేయాలని సూచించారు. స్థాయి సంఘ సమావేశాలలో వివిధ అంశాలపై జరిగిన చర్చలో భాగంగా సభ్యులు చర్చించిన అంశాల పై సంబంధిత శాఖలకు చెందిన అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్య ఇస్తున్నట్లు తెలిపారు. డిఆర్డిఏ ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రతి నెల 5,60,785 కి పెన్షన్ ల పంపిణీ చేపడుతున్నామని ఏప్రిల్ 2024 నుండి ఏప్రిల్ 2025 వరకు రూ.2,585 కోట్లు పంపిణీ చేశామని, 2024- 25 సంవత్సరానికి బ్యాంక్ లింకేజీ ద్వారా 29,426 మందికి రూ.2970 కోట్లు, స్త్రీ నిధి ద్వారా 67,535 స్వయం సహాయక సభ్యులకు రూ.427.92 కోట్లు పంపిణీ చేశామని డి ఆర్ డి ఏ అధికారులు సభకు వివరించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖలకు చెందిన జిల్లా అధికారులు పిఆర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ లు చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్,డ్వామా పిడి రవికుమార్,హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్,డీఈఓ వరలక్ష్మి,సమగ్ర శిక్ష ఏపీసి వెంకటరమణ, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, జిల్లా వ్యవసాయ,ఉద్యాన శాఖ అధికారులు మురళీకృష్ణ,మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీసీ నాయకత్వంపై కుట్రలు సహించరాని పద్ధతిలో జరుగుతున్నాయి

- బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల నాటకాలను ప్రజలు గుర్తించాలి
- బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ : అద్దంకి రమేష్ విమర్శ



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** బీసీ వర్గం నుంచి వచ్చిన వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వాన్ని ఓర్వలేని బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల నాయకులు కుట్రలు చేస్తున్నారని బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రమేష్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఈ రెండు పార్టీలు ఆహ్వానించిన బంద్‌ను వ్యాపారులు పట్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు."బంద్" కు ప్రాధాన్యత కల్పించకుండా, షాపులు యథావిధిగా తెరిచి ఉంచేలా వ్యాపారులు ముందుకు రావాలి," అని రమేష్ సూచించారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసే క్రమంలో అసూయ రాజకీయాలు నడుస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఆలయ విస్తరణ పనులకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శీనన్న చేసిన కృషిని చూసి, బీసీ వర్గానికి పేరు వస్తుందనే అక్కసుతోనే ఈ బంద్ పిలుపు ఇచ్చారన్నారు.ప్రజలు,మేధావులు ఈ కుట్రలను గమనించి, బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు తగిన బుద్ధి చెబుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "రాజన్న ఆలయ అభివృద్ధి మా లక్ష్యం.ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనకడగం లేదు," అని బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రమేష్ స్పష్టం చేశారు.

# బీరప్ప కళ్యాణోత్సవంలో పాల్గొన్న భాజపా

- జిల్లా కౌన్సిల్ సభ్యులు తిరుపతి



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ రూరల్ మండలంలోని నమిలి గుండపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించిన బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో బీజేపీ నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బూత్ అధ్యక్షుడు రేండ్ల మహేశ్ ఆహ్వానంపై భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యుడు జక్కుల తిరుపతి ఈ వేడుకకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నేతలు దానే తిరుపతి, మంద రాజేందర్, జంగం వంశీ, గుంటి వంశీ కృష్ణ, మారాజు దిలీప్‌లు పాల్గొన్నారు.ఉత్సవాన్ని సందర్శించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. నేతల పర్యటన గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని కలిగించింది.

# పాలిసెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది

- 94.89 శాతం హాజరు
- రాజన్న సిరిసిల్ల జిల్లా పాలిసెట్ కో-ఆర్డినేటర్ : ప్రభాకరాచారి



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన పాలిసెట్-2025 పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా పాలిసెట్ పరీక్షల కో-ఆర్డినేటర్,శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి తెలిపారు. మంగళవారం జరిగిన ఈ పరీక్ష కోసం జిల్లాలో ఏడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల, సిరిసిల్ల బాలుర జూనియర్ కళాశాల, కుసుమ రామయ్య జడ్పీహెచ్ఎస్, గీతానగర్ జడ్పిహెచ్ఎస్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం, జెడ్పిహెచ్ఎస్ నెహ్రూ నగర్, తంగళ్లపల్లి జెడ్పిహెచ్ఎస్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.(ఈ ఏడు కేంద్రాల్లో కలిపి 2,136 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 2,027 మంది విద్యార్థులు పరీక్ష రాశారని తెలిపారు. వారిలో బాలురు 894 మంది, బాలికలు 1,133 మంది ఉన్నారని వెల్లడించారు. మొత్తం హాజరు శాతం 94.89గా నమోదైనట్లు పాలిసెట్ జిల్లా కో-ఆర్డినేటర్ ప్రభాకరాచారి పేర్కొన్నారు.

# అదనపు పనికి... అదనపు వేతనం చెల్లించాలి

- ఆలయంలో పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- రాజన్నాలయ ఈఓ కు సార్వత్రిక సమ్మె నోటీసు అందజేత
- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** మే 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించి వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం కార్యాలయంలో సమ్మె నోటీస్‌ను దేవస్థానం ఈఓ వినోద్ రెడ్డికి మంగళవారం ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినా, ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు.

పైగా, 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కార్మిక కోడ్‌లుగా రూపొందించడం ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు.అలాగే, కార్మికులకు కనీసం 8 గంటల పని సమయం ఉండాలని,ఈఎస్ఐ,పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. కనీస వేతనంగా రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేములవాడ దేవస్థానంలో పని చేస్తున్న కార్మికులను 12 గంటలపాటు పని చేయిస్తున్నారని ఆరోపిస్తూ, అదనపు పని చేసేందుకు అదనపు వేతనం ఇవ్వాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.టెంపరరీ, క్యాజువల్ అనే పేర్లతో కార్మికులను దోచుకుంటున్న వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వారికి గుర్తింపు కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగానే పరిగణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ దేవస్థాన కార్మిక సంఘానికి చెందిన అడ్లూరి కేతవ్వ, బాలయ్య, నువ్వునూరి లక్ష్మి, ముల్కనూరి పద్మ, జబల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫాతిమా మాత ఆలయ వార్షికోత్సవం

- చర్చ్ ఫాదర్ సైమాన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిషప్ ఆంటోనీ ప్రిన్స్, కౌన్సిల్ మెంబర్ దిలీప్ రెడ్డి






**కొత్తూరు (ప్రశ్న న్యూస్)** మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమాపూర్ లో చర్చ్ ఫాదర్ సైమాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఫాతిమా మాత ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ ఆంటోనీ ప్రిన్స్, కౌన్సిల్ మెంబర్ దిలీప్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతి సంవత్సరం ఫాతిమా మాత మహోత్సవం జరుపుకుంటారని, ఈ రోజున, ఫాతిమా మాత తన దర్శనాల ద్వారా అందించిన సందేశాన్ని గుర్తు చేసుకుంటూ, భక్తితో ఈ మహోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ఈ మహోత్సవం క్రీస్తు మతస్తులకు చాలా ముఖ్యమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో మర్రెడ్డి జైపాల్ రెడ్డి, వినయ్ రెడ్డి, చార్లెస్ రెడ్డి, జోసఫ్ రెడ్డి, లౌర్దు రెడ్డి, యాగారెడ్డి, బాల్రెడ్డి, బాల శివ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇన్న రెడ్డి, పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పం-సంతృప్తి-సేవాపథం దిశగా "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్"

- నిఖిల్ శర్మ జన్మదిన వేడుకల సందర్భంగా ఆశీర్వదాల వర్షం- రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** మానవత్వానికి అద్దంపడే విధంగా మంగళవారం రోజున "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకుల్లో ఒకరైన డాక్టర్ మధు మహేష్ తన కుమారుడు నిఖిల్ శర్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని,తిప్పాపూర్ ప్రభుత్వ



ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేసి,మధు మహేష్ తన కుమారుడు నిఖిల్ శర్మ జన్మదిన వేడుకలను సార్థకంగా మార్చారు.ఈ సందర్భాన్ని సామాజిక బాధ్యతగా తీసుకొని, పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంగా మార్చడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు. సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.రోగులు,వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సంతోషంగా స్వీకరించారు. మానవత్వానికి ప్రాధాన్యం ఇస్తూ ఇలా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని స్థానికులు ఆకాంక్షించారు.


# రేషన్ కార్డు దారులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్ల చేరికకు సంబంధించిన దరఖాస్తు సంఖ్య పెరగడంతో ప్రభుత్వం.ఈ ప్రక్రియ వేగవంతం చేసింది. ఇప్పటికే పెండింగ్ లో వున్నా దరఖాస్తులో దాదాపు 20 శాతం మేర పరిష్కరించింది. అయితే మిగతా దరఖాస్తులను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని పౌర సరఫరా శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని పాత రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేర్పుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తుంది. కేవలం గ్రేటర్ పరిధిలోని మూడు లక్షల పైన దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్టు సమాచారం, అయితే గత ప్రభుత్వం.నాటి నుంచి రేషన్ కార్డులో కొందరి సభ్యుల పేర్లు తొలగింపు కొనసాగుతున్నప్పటికీ కొత్త సభ్యుల చేరిక ప్రక్రియ మాత్రం అందుబాటులో లేకుండా పోయింది. దీంతో పాటు ఉమ్మడి కుటుంబాలు రెండుగా విడిపోవడం వ్యవహారాలు జరగడంతో కుటుంబాలలోకి కొత్త సభ్యులకు చేరడం వంటి వాటితో ఈ సంఖ్య మరింత పెరుగుతున్నట్టు సమాచారం.

# మద్యం మత్తులో కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

- జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్
- నాన్ బెయిలబుల్ (భారతీయ న్యాయ సంహిత) లోని సెక్షన్ 105 ఐపీసీ (భారతీయ శిక్షాస్మృతి) లోని సెక్షన్ 304 పార్ట్ II క్రింద కేసు




**జగిత్యాల జిల్లా (ప్రశ్న క్రైమ్ న్యూస్)** మద్యం మత్తులో కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ బి.ఎన్.ఎస్ (భారతీయ న్యాయ సంహిత) లోని సెక్షన్ 105 ఐపీసీ (భారతీయ శిక్షాస్మృతి) లోని సెక్షన్ 304 పార్ట్ II క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. జగిత్యాల పట్టణంలో హనుమాన్‌వాడలో కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ చిన్నారితోపాటు ఓ యువకుడు దర్మరణం పాలయ్యారు. పాదం మల్లేశం అతని తమ్ముడు కూతురు వితన్వీ అనే రెండేళ్ల చిన్నారి ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా కారు అతి వేగంగా వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ నేరానికి గరిష్టంగా జీవిత ఖైదు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా ఒక వ్యక్తి తాగి వాహనం నడపడం వలన ప్రమాదం జరుగుతుంది అని తెలిసి కూడా మద్యం మత్తులో వాహనం నడిపి రోడ్డు ప్రమాదాలు చేస్తే బిఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) లోని సెక్షన్ 105 ఐపీసీ (భారతీయ శిక్షాస్మృతి) లోని సెక్షన్ 304 పార్ట్ I% క్రింద కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. బి ఎన్ ఎస్ (భారతీయ న్యాయ సంహిత) లోని సెక్షన్ 105 ఐపీసీ (భారతీయ శిక్షాస్మృతి) లోని సెక్షన్ 304 పార్ట్ II కి అనుగుణంగా ఉంటుంది. రెండు సెక్షన్లు హత్యకు సమానం కాని నేరపూరిత నరహత్యను పరిగణిస్తాయి, ప్రత్యేకంగా ఆ చర్య మరణానికి కారణమయ్యే అవకాశం ఉందని తెలిసి, కానీ అలా చేయాలనే ఉద్దేశ్యం లేకుండా చేసినప్పుడు. ప్రధాన వ్యత్యాసం కొత్త బి ఎన్ ఎస్ కింద చట్టం యొక్క వర్గీకరణ, ఇది నేరపూరిత నరహత్య పరిధిని పునర్నిర్వచిస్తుంది.

**మరింత వివరణాత్మక వివరణ :**

**ఐపీసీ సెక్షన్ 304 పార్ట్ II:** ఎవరైనా చంపాలనే ఉద్దేశ్యంతో కాకుండా, మరణానికి దారితీసే నేరం చేస్తే ఈ సెక్షన్ శిక్షిస్తుంది. దీనికి శిక్ష 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానాతో పాటు పొడిగించబడుతుంది.

**బిఎన్ఎస్ సెక్షన్ 105:** ఈ విభాగం తప్పనిసరిగా ఐపిసి సెక్షన్ 304 పార్ట్ IIను భర్తీ చేస్తుంది మరియు హత్యగా పరిగణించబడని అదే రకమైన నేరపూరిత నరహత్యను పరిగణిస్తుంది. శిక్ష ఐపిసి సెక్షన్ 304 పార్ట్ II మాదిరిగానే ఉంటుంది, ఇందులో 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా కూడా ఉంటుంది.

# హిందువుల ఐక్యత కోసం నిర్వహించే "హిందూ ఏక్తా యాత్ర"ను జయప్రదం చేయాలి

- వేములవాడలో "హిందూ ఏక్తా యాత్ర" ప్రచార పోస్టర్ ఆవిష్కరణ
- భాజపా అర్బన్ మండలాధ్యక్షులు : బుర్ర శేఖర్ గౌడ్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా పార్టీ వేములవాడ అర్బన్ మండలం అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కరినగరం(కరీంనగర్) లో ఈనెల 22 న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 22న (గురువారం) సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న "హిందూ ఏక్తా యాత్ర"కు సంబంధించిన గోడ ప్రతిని ఆవిష్కరించారు. అగ్రహారం ఆంజనేయ స్వామి సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అర్బన్ భాజపా మండలాధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ హిందువుల ఐక్యత కోసం నిర్వహించనున్న ఈ యాత్రను విజయవంతం చేయాలని, అర్బన్ మండల ప్రజలందరూ, హిందు బంధువులు అధికసంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్,రాష్ట్ర నాయకులు లింగపల్లి శంకర్,భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటేశ్వరరావు, నాయకులు ఏరెడ్డి రాజిరెడ్డి, జింక అనిల్, గుండెకర్ల లక్ష్మణ్, చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, సంతోష్ యాదవ్, గొనె భాస్కర్, చల్ల నర్సయ్య, రెడ్డవెని శ్రీనివాస్, ఎరుగోక్కుల రమేష్, విశ్వనాథం శ్రీధర్, సంజీవ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిప్పారవెని రాజు, కర్రె పవన్, ఎర్రం రమేష్, రెడ్డవెని రాజు, నాగుల సురేష్, కంసాని రాము, పేరంగాని మల్లేశం, పోచంపల్లి భాను, ముడికే రాములు, బొల్లు తిరుపతి, పెరుగు శంకర్, దేవరాజ్ ప్రశాంత్, పోతర్ల గణేష్, చెర్ల దేవరాజు, సోలంకి అరవింద్, చింతకుంట నర్సయ్య, దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి అగ్రహారం రోడ్డు విస్తరణ, చుట్టుగుంట చెరువు అభివృద్ధి పనులను యుద్దప్రాతిపదికన పూర్తి చేయండి:మేయర్ కోవెలమూడి రవీంద్ర.



గుంటూరు (ప్రశ్న న్యూస్) ఏ.టి అగ్రహారం రోడ్డు విస్తరణ, చుట్టుగుంట చెరువు అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయటానికి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో ప్రజాప్రతినిధుల సహకారంతో చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఆదేశించారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు , అధికారులతో కలిసి చుట్టుగుంట చెరువు దగ్గర నుండి కంకరగుంట ఆర్.యు.బి వరకు జరుగుతున్న విస్తరణ, అభివృద్ధి పనులు పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ తొలుత చుట్టుగుంట చెరువు, వాకింగ్ ట్రాక్ లో జరుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని నేరుగా పరిశీలించి మాట్లాడుతూ అభివృద్ధి పనులు సుధీర్గ కాలం కొనసాగితే ప్రజలు ఇబ్బందులు పడతారని, కనుక పనుల వేగవంతంకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎ.టి అగ్రహారం రోడ్డు విస్తీర్ణం మాస్టర్ ప్లాన్ మేరకే జరగాలన్నారు. విస్తరణ పూర్తైన ప్రాంతాలలో తక్షణమే డ్రైన్, రోడ్డు, సెంట్రల్ డివైడర్ నిర్మాణం చేపట్టాలన్నారు. కోర్టు కేసుల వలన విస్తరణ నిలిచిన ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ల సహకారంతో మాట్లాడి, విస్తరణ జరిగేలా కృషి చేయాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, ఎ.టి అగ్రహారం విస్తరణ పనులు జరిగిన ప్రాంతంలో రోడ్డుల నిర్మాణానికి కాంట్రాక్టర్ పనులు చేసేలా ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. విస్తరణకు అంగీకారం తెలిపిన భవనాలను తొలగించటం, డ్రైన్, సెంట్రల్ డివైడర్ నిర్మాణానికి మార్కింగ్ పట్టణ ప్రణాళిక అధికారులు పూర్తి చేయాలన్నారు. కంకరగుంట ఆర్.యు.బి దగ్గర చేపట్టిన విస్తరణ పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని డి.ఈ.ఈ ని ఆదేశించారు. విస్తరణలో ప్రభావితమైన భవనాలకు నష్టపరిహారం, స్థలాలకు టి.డి.ఆర్ బాండ్లు వేగంగా అందించుటకు చర్యలు తీసుకోవాలని సిటి ప్లానర్ ను ఆదేశించారు.పర్యటనలో యస్.ఈ నాగామల్లెస్వర రావు, సిటీ ప్లానర్ రాంబాబు, సి.యం.ఓ.హెచ్ డాక్టర్ అమృతం, ఈ.ఈ కోటేశ్వర రావు, డి.సి.పి సూరజ్ కుమార్, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, అడకా పద్మావతి, అచ్చాల వెంకట రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కన్నీళ్లు ఇక మాయం

## నేనున్నాను - ఎమ్మెల్యే శ్రీ గణేష్









**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** భారత దేశానికి స్వాతంత్రం రాకముందు నుంచే ఆర్మీ స్థావారులు ఉండేవి.వాటినే కంటోన్మెంట్లుగా పిలిచేవారు.కేవలం కంటోన్మెంట్ లో ఆర్మీ పరిపాలన విధానం అమలు అయ్యేది.ఇలా కాలక్రమేణా దేశంలో ఎన్నో కంటోన్మెంట్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం విదితమే! కానీ దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత భారత ఆర్మీ అధికారులు దేశంలో ఉన్న"62"కంటోన్మెంట్ ల్లో సివిల్ పాపులేషన్ లేకుండా విధులు కొనసాగించేవారు. రానురాను కంటోన్మెంట్ లో అధికారులకు సేవలు అందించడానికి సివిలెన్స్ కావాలి కాబట్టి కొంత మందిని కంటోన్మెంట్ పరిధిలో ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడం, అలాగే స్థానిక ప్రజల వ్యవసాయ భూముల మధ్యలో ఆర్మీకి చెందిన భూములు ఉండడం, క్లాసిఫికేషన్ "ఏ", "బీ": 4,"బీ": 3,"సీ" ల్యాండ్స్ ఉన్నాయి. అసలు విషయం ఏమిటంటే దేశంలో ఉన్న "62"కంటోన్మెంట్ లు కాలక్రమేణాలో ఒకటి ఒకటిగా "అబాలిష్" (మేర్జ్) స్థానిక మున్సిపాలిటీల్లో విలీనం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఈ మధ్యనే ఉత్తర భారతదేశంలో ఉన్న కొన్ని కంటోన్మెంట్లను స్థానిక మున్సిపాలిటీల్లో విలీనం చేసిన విషయం తెలిసిందే! అలాగే మిగిలిన కంటోన్మెంట్లల్లో అతి పెద్ద కంటోన్మెంట్ "సికింద్రాబాద్ కంటోన్మెంట్"స్వయం ప్రతిపత్తితో నిధులు సమకూర్చుకునే సత్తా ఉన్న ఏకైక కంటోన్మెంట్ గా పేరు గాంచడంతో రక్షణ మంత్రిత్వ శాఖ "ఏ వన్ క్లాసిఫికేషన్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ "అంటూ కితాబు ఇచ్చారు ఆర్మీ ఉన్నత అధికారులు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో "ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్"అధికారి పరిపాలన అందిస్తారు.

**గతంలో "ఏ","బీ":3లు ,"బి:2 లైయ్యాయి.:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న"ఏ"ల్యాండ్ అయిన ప్రస్తుత పీజీ కాలేజ్,అప్పట్లో "ఏ"ల్యాండ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూబాదలాయింపు కింద ఆరో వార్డులో ఉన్న "రామన్న కుంట"చెరువును రక్షణ మంత్రిత్వ శాఖకు అందజేసి,"ఏ"వన్ గా ఉన్న ప్రస్తుత పీజీ కాలేజ్ ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది.అలాగే భారతీయ జనతా పార్టీ హయాంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ("బీ:3") "3"బంగ్లాలను రెగ్యులరేజేషన్ కింద ప్రైవేటు వ్యక్తులకు అందజేశారు.తద్వారా ఆ మూడు "బీ:3"బంగ్లాలు ప్రస్తుతం "రైల్వే జవహర్ నగర్ కాలనీ, రైల్ ఎన్ క్లూవ్,
**జూపిటర్ కాలనీ, కిరణ్ ఎన్ క్లూవ్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ "బీ: 2** గా మారిపోయాయి. అలాగే బొల్లారంలోని"సెంటాన్స్ హై స్కూల్ "ముందు"బీ:2కు చెందిన రెండు ఎకరాల భూమిని గత పదేళ్ల క్రితం రక్షణ మంత్రిత్వ శాఖ భూ బదలాయింపు కింద మార్చడంతో లబ్ధిదారులకు తిరుమలగిరి "ఆర్టీవో కార్యాలయం పక్కనే ఉన్న"ఏ"వన్ స్థలాన్ని అప్పజెప్పారు.ఈ నేపథ్యంలో "రాజీవ్ రహదారి ఆనుకొని ఉన్న ఎంతో విలువైన స్థలాన్ని అందజేయడంతో ప్రస్తుతం అక్కడ బహుళ అంతస్తుల భవనాలు నెలకొన్నాయి.

**"30"ఏళ్ల కన్నీళ్లు ఇక మాయం ఎమ్మెల్యే:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న పేదలకు ఇక మంచి రోజులు రాబోతున్నాయి. గతంలో మూడు దశాబ్దాలుగా ప్రజల కొనసాగిన ప్రజా ప్రతినిధులు స్థానిక సమస్యలు పై ఏ రోజు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే ప్రయత్నం చేయకపోవడంతో స్థానిక సమస్యలు జఠిలంగా మారాయి.కొన్ని సందర్భాల్లో స్థానిక నేతలు కేంద్ర మంత్రులకు, ఆర్మీ అధికారులకు లేఖలు అందజేశారే కానీ లోతుగా అధ్యయనం చేయలేదు. దానికి నిదర్శనం సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు కేంద్ర ప్రభుత్వ స్థలాలు కబ్జా కి గురి అయితే వారి "ఓటు హక్కు తొలగించాలని, మౌళిక సదుపాయాలు కల్పించరాదు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఎన్నికల వస్తే రక్షణ మంత్రిత్వ శాఖ భూముల్లో ఉన్న ప్రజలకు ఓటుహక్కు తొలగించిన బోర్డు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, జంటనగరాల్లో ఉన్న ఇరవై నాలుగు నియోజకవర్గాల్లో ఏకైక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కావడం విశేషం ,అందుకే ఆయన మొదటిగా తన సొంతిల్లు అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల కన్నీళ్లు తుడుస్తున్నారు. రక్షణ శాఖ భూముల్లో నివసిస్తున్న పేదలకు న్యాయం చేయాలని వారికి మంచిరోజులు రావాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ యుద్ధం మొదలైంది.భూ బదలాయింపుకు మొదలైన ప్రక్రియ.కంటోన్మెంట్ నియోజకవర్గంలోని డిఫెన్స్, సివిల్ ఏవియేషన్ ల్యాండ్స్ లోని సెంట్రల్ బ్యాటరీ,చిన్న కమేలా,ఎడ్వర్డ్ కౌంపౌండ్, సాయి బాబా హట్స్ ,మడ్‌ఫోర్ట్ హట్స్,రసూల్ పుర,అన్నా నగర్, అర్జున్ నగర్,108 బజార్,రెడ్డి కౌంపౌండ్,శ్రీలంక బస్తీ,తాడ్ బండ్ ఏరియా, బోయిన్ పల్లి శివాలయం ఏరియా,నందమూరి నగర్ లాంటి 14 బస్తీలలో నివసిస్తున్న దాదాపు 10 వేల పేద కుటుంబాలకు మంచి రోజులు రావాలన్న ఆలోచనతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ నడుం బిగించారు.కేంద్ర ప్రభుత్వంతో ప్రస్తుతం ఉన్న రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భూములను బదలాయించుకొని అక్కడ దశాబ్దాల పాటు నివసిస్తున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇప్పించాలంటూ, వారికి కనీస వసతులు కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు అలాగే వినతిపత్రం సమర్పించారు. గతంలో కూడా ఇదే అంశం పై ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన విషయం విదితమే.అలాగే గత శాసన సభ సమావేశాల్లో కూడా ఆయన ఈ అంశం లేవనెత్తారు.దీంతో వెంటనే స్పందించిన మంత్రి ఈ అంశాన్ని పరిశీలించాలని అక్కడ భూములు సర్వే చేయించి భూ బదలాయింపుకు అనువైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ కు సూచించడం జరిగింది.వెంటనే హైదరబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కూడా ఎమ్మెల్యే శ్రీగణేష్ కలిసి సికింద్రాబాద్ కంటోన్మెంట్ భూ బదలాయింపు విషయం పై చర్చించడం జరిగింది. జిల్లా కలెక్టర్ కంటోన్మెంట్ సిఇవో మధుకర్ నాయక్ తో మాట్లాడి డిఫెన్స్ ,సివిల్ ఏవియేషన్ లాండ్స్ లో నివసిస్తున్న వివరాలు ఇవ్వాలని, ఆ సమాచారం మేరకు ముందుకు వెళ్లొచ్చని ఆయన సూచించారు.నిన్న ఒక్క రోజే ఇద్దరు ప్రముఖలను కలవడంతో మొత్తానికి ఈ అంశంలో కదలిక వచ్చినట్టు కనపడుతుంది.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో భూ బదలాయింపు ప్రక్రియ పూర్తి చేస్తే ఎమ్మెల్యే శ్రీగణేష్ కృషి ఫలించి ఈ భూముల్లో నివసించే పేదల సొంతింటి కల నెరవేరుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు.

# అవినీతిమయమైన ఇబ్రహీంపట్నం ఫారెస్ట్ చెక్ పోస్ట్

- కాసులు చేతిలో పడనిదే స్టాంప్ వేసే పరిస్థితి లేదంట.?
- దొడ్డి దారిలో అడవిలోని సంపద దోపిడీ అని ఆరోపణలు
- స్థానిక ఆడితీలలో ఎక్కడ చూసినా కుప్పలు తెప్పలుగా అటవీ కలప
- ఇదే అదనగాకా సులు పోగేసుకుంటున్న అధికారులు
- అధికారుల కనుసైగల్లో అంతరించిపోతున్న అడవులు

**ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్)** కొండపల్లి ప్రాంత అటవీ సంపాదన అక్రమ మార్గంలో తీసుకువెళ్తున్న అక్రమార్కులకు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని స్థానిక పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులే కమీషన్లు పుచ్చుకుంటూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం లేదని అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి నిలువెత్తు సాక్ష్యమే కొండపల్లి ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలోని అడుతీలలో కుప్పలు తెప్పలుగా ఉన్న అక్రమ కలప. ఆడితీలపై తనిఖీలు నిర్వహించి అక్కడ ఉన్న కలప వివరాలు సేకరించాల్సిన అధికారులు ఆ దిశగా ఎక్కడా కూడా తనిఖీలు చేపట్టకపోవడంతో ప్రజల వాదనలకు బలం చేకూరుతుంది. ఇక ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ఉన్నటువంటి ఫారెస్ట్ చెక్ పోస్ట్ లో కాసులు పడితే చాలు ఎటువంటి వాటికైనా స్టాంపు వేసేస్తారు. కేవలం తనిఖీలు నిర్వహించి స్టాంపులు వేయాల్సి ఉండగా చేతులు తడిపితే మాత్రం స్టాంపు పడే పరిస్థితి లేదు. ఇక్కడ అటవీ శాఖ గాని తనిఖీల శాఖలకు గాని ఎటువంటి సంబంధం లేని కొందరు వ్యక్తులను నియమించుకొని మరి అక్రమాలకు తెర తీస్తున్నారంటే అర్థం చేసుకోవచ్చు ఇక్కడ పరిస్థితి. అడవులలో చెట్లు అంతరించిపోతున్న ప్రతిసారి అడవులను కాపాడాలంటూ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కొత్త మొక్కలు నాటడం వంటి విధానాలపై కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్న ప్రభుత్వాలు ఆ శాఖలలో పనిచేసే అధికారుల వ్యవహార శైలి పట్ల నిఘు లేకపోవడం వల్లనే ఇలా అక్రమార్కులకు అధికారులు తమ జేబులు నింపుకోవడం కోసం సహకరిస్తున్నారన్న ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం కొండపల్లి అటవీ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.




సుబాబుల్ రైతులకు తప్పని కష్టాలు, దేనికి ఎంత అడుగుతారో కూడా తెలియక సతమతమా.? ఒకసారి 100 రూపాయలకే స్టాంప్, అంతే లోడు తో వచ్చాం కదా అని 100 ఇస్తే మరింత కు డిమాండ్, అవసరానికి తగ్గట్టుగా వసూళ్లు చేస్తున్నారని వాహన దారులు తలలు పట్టుకుంటున్నారు. సుబాబుల్ వ్యాపారులతో బేరసారాలు తీసుకున్న డబ్బులకు రసీదులివ్వలని కోరుతున్న వాహనదారులు. ఇబ్రహీంపట్నం పరిధిలో రైతుల నుండి సుబాబుల్ కొనుగోలు చేసే వ్యాపారులు ఫారెస్ట్ చెక్ పోస్ట్ సిబ్బంది చేసే వసూళ్ల తో బెంబేలెత్తి పోతున్నారు. చివరకు సుబాబుల్ రైతులు స్వయంగా తీసుకువెళ్లే వాటికి కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ట్రాక్టర్ కు రోజు రోజు కీ ఇష్టానుసారం వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. వారి అవసరానికి తగ్గట్టుగా వసూళ్లు చేస్తున్నారని గుసగుసలాడుతూన్నారు. అవేమైనా ఆ శాఖ కు చెందుతాయా అంటే అదీ లేదు. కనీసం రసీదు కూడా ఇవ్వడంలేదని ఆరోపిస్తున్నారు.ఇబ్రహంపట్నం చెక్ పోస్ట్ కు అధికారి ఉన్నారా.?ప్రస్తుతం వాహనాల నుండి వసూలు చేస్తున్న వారెవరు.?వసూలు చేస్తున్న డబ్బులు ఎవరికి వెళ్తున్నాయి.? ఉన్నత అధికారికి ఇవ్వాలని చెప్తున్న సిబ్బంది.ఇంతకీ ఆ అధికారెవరు.? దీనిపై పూర్తి వివరాలు అడవి శాఖ మంత్రి ఇవ్వాలని వాహనదారులు కోరుతున్నారు.

# రోడ్డు కబ్జా చేసిన

## పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

- అక్రమ వసూళ్లకు పరిమితమైన చైన్ మెన్ లు
- సికింద్రాబాద్ సర్కిల్లో చైన్ మెన్ ల బాధ్యతారహిత్యం, అధికారుల నిర్లక్ష్యం
- నిర్లక్ష్యంతో జిహెచ్ఎంసిని బ్రష్టు పట్టిస్తున్న సిబ్బంది, అధికారులు



**తార్నాక (ప్రశ్న న్యూస్)** రోడ్డును కబ్జా చేసిన పట్టించుకునే వారు లేకుండా పోయారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్న వసూల్ దందాలలో వాళ్ళు చాలా బిజీగా మారారు అన్న ఆరోపణలు ఉన్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో అసలు అధికారులు విధులు నిర్వహిస్తున్నారా.? కార్పొరేటర్లు సేవ చేస్తున్నారా.? అంటే దానికి సమాధానం దొరకని ప్రశ్నగా మారింది. కార్పొరేటర్లు, అధికారులు ఒకే లక్ష్యంతో తమ విధులు నిర్వహిస్తున్నారు ధనార్జన అదే వారి లక్ష్యంగా మారింది. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో మెట్టుగూడ డివిజన్ నందు విజయపురి కాలనీలో వీధి నెంబర్ 3 పక్కింటి నెంబర్ 12%-5-%149/15/ఏ, రోడ్డు కబ్జా చేసి ర్యాంప్ వేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు అసలు పట్టించుకోవడంలేదని ఇక్కడ చైన్ మెన్ గా విధులు నిర్వహించే నాగయ్య కేవలం అక్రమ నిర్మాణాల వసూళ్లకే పరిమితం అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. చైన్ మెన్ నాగయ్య పై బాధ్యతారహిత్యంగా విధులు నిర్వహిస్తారని అనేక ఆరోపణలు సంవత్సరాలకు ఉన్న ఆయనను ఎందుకు ఇతర విభాగాలకు ట్రాన్స్ఫర్ చేస్తాలేరో అర్థం కాని పరిస్థితి. కనీసం డ్యూటీ అయిన సక్రమంగా చేస్తారా అంటే అది లేదు మరి ఏ అధికారి స్వలాభం కోసం సక్రమంగా విధులు నిర్వహించని సిబ్బందిని చైన్ మెన్ లుగా నియమించుకోవడం వెనక అంతర్యమేమిటో ఆ భగవంతునికే తెలియాలి. కాలనీవాసులు ఈ రోడ్డు కబ్జాపై పలుమార్లు ఫిర్యాదు చేసిన సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనాదారులకు పాదాచారులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని ర్యాంపు రోడ్డు మీద రావడంతో వాహనాలు ర్యాంపుకు గుద్దుకొని పలు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా బ్రష్టు పట్టిపోయిందని కేవలం ధనార్ధనే లక్ష్యంగా చైన్ మెన్ లు, ఏసీపి విధులు నిర్వహిస్తూ అందిన కాడికి దండుకొని అధికారులకు ఇవ్వడంతో అందరూ మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రోడ్డు కబ్జా చేసిన పట్టించుకోని దుస్థితిలో జిహెచ్ఎంసి పాలన సాగుతుందని ప్రజలు మండిపడుతున్నారు.

## మరోసారి భారీగా ఉద్యోగాల కోతకు

# సిద్ధమైన మైక్రోసాఫ్ట్

- మరోసారి భారీగా లేఆఫ్‌లు ప్రకటించనున్న మైక్రోసాఫ్ట్
- వేలాదిమంది సిబ్బందిపై పడనున్న ప్రభావం
- మూడు శాతం మందికి లేఆఫ్‌లు ప్రకటించనున్న మైక్రోసాఫ్ట్

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మరోసారి భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. 2023లో పది వేల మందిని తొలగించిన ఈ సంస్థ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ప్రకటించేందుకు సిద్ధమైనట్లు సమాచారం.గత ఏడాది జూన్ నాటికి ఈ సంస్థలో 2.28 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. తాజాగా మైక్రోసాఫ్ట్ తీసుకున్న నిర్ణయం వేలాది మంది ఉద్యోగులపై ప్రభావం పడే అవకాశం ఉన్నట్లు అంచనా.ఈ అంశంపై సంస్థ ప్రతినిధి ఒకరు సీఎన్‌బీసీతో మాట్లాడుతూ.. మార్కెట్లో పైచేయి సాధించేలా ఉత్తమంగా ఉండేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తూనే ఉంటామని తెలిపారు. మేనేజ్‌మెంట్ స్థాయిల నుంచి తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.

## కొందరు హైకోర్టు జడ్జిల

# 'అనవసర విరామాల'పై సుప్రీంకోర్టు అసంతృప్తి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కొందరు హైకోర్టు న్యాయమూర్తులు తరచూ అనవసరంగా కాఫీ బ్రేక్‌లు తీసుకోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, తీర్పుల వెల్లడిలో తీవ్ర జాప్యం చేయడం వంటి అంశాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన విషయమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటేశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం నాడు వ్యాఖ్యానించింది. న్యాయమూర్తుల పనితీరు, వారిపై వెచ్చిస్తున్న ఖర్చులకు మధ్య పొంతన ఉందో లేదో సమీక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. ప్రజల సొమ్ముతో న్యాయమూర్తులకు జీతభత్యాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామని, దానికి తగినట్లుగా వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు హితవు పలికింది. కొందరు న్యాయమూర్తులు అంకితభావంతో పనిచేస్తున్నప్పటికీ, మరికొందరు తరచూ విరామాలు తీసుకోవడం, కేసుల విచారణలో జాప్యం చేయడం ఆందోళనకరమని పేర్కొంది. ఈ నేపథ్యంలో, హైకోర్టు న్యాయమూర్తుల పనితీరుపై సమగ్ర ఆడిట్ నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. జార్ఖండ్ హైకోర్టులో ఓ క్రిమినల్ అప్పీల్‌పై 2022లో తీర్పును రిజర్వ్ చేసినప్పటికీ, సుదీర్ఘకాలం వెలువరించకపోవడంతో నలుగురు నిందితులు (పిటిషనర్లు) సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీం జోక్యం తర్వాత వెలువడిన తీర్పులో ముగ్గురు నిర్దోషులుగా తేలగా, మరొకరికి బెయిల్ లభించింది. హైకోర్టు తీర్పు ఆలస్యం కారణంగా నిర్దోషులు ఏళ్ల తరబడి జైల్లో మగ్గాల్సి రావడంపై ధర్మాసనం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సరైన సమయంలో తీర్పులు వెలువడితే, వారు మూడేళ్ల క్రితమే స్వేచ్ఛా వాయువులు పీల్చేవారని వ్యాఖ్యానించింది. విచారణ సందర్భంగా, "కొందరు న్యాయమూర్తులు చాలా కష్టపడి పనిచేస్తున్నారు, కానీ అదే సమయంలో కొందరు అనవసరంగా కాఫీ బ్రేక్‌లు, ఇతర విరామాలు తీసుకుంటున్నారు. మధ్యాహ్న భోజన విరామం ఉన్నది దేనికి? హైకోర్టు న్యాయమూర్తుల గురించి మేం చాలా ఫిర్యాదులు వింటున్నాం" అని జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది చాలా పెద్ద సమస్య అని, దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. హైకోర్టు న్యాయమూర్తులపై ఎంత ఖర్చు చేస్తున్నాం, వారి నుంచి ఎంత ఫలితం వస్తోందనేది అంచనా వేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు, తీర్పుల వెల్లడిలో జాప్యాన్ని నివారించేందుకు తప్పనిసరి మార్గదర్శకాలు అవసరమని నొక్కి చెప్పింది. ఈ కేసును అలహాబాద్ హైకోర్టుకు సంబంధించిన మరో సారూప్య కేసుతో జత చేస్తూ, దేశవ్యాప్తంగా అన్ని హైకోర్టుల నుంచి తీర్పుల రిజర్వేషన్, వెల్లడికి సంబంధించిన డేటాను సేకరించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. తదుపరి విచారణను జూలై నెలకు వాయిదా వేసింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588